ప్రజాశక్తి
ఆదివారం 10 ఆగస్టు 2025
5
అనంతపురం





దౌర్జన్యంగా తాళం వేయడంతో మూతబడిన అస్త్రా క్లినిక్ భవన సముదాయం

దౌర్జన్యంగా క్లీనిక్‌కు తాళం

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలోని సాయినగర్ 6వ క్రాస్‌లోనున్న అస్త్రా క్లీనిక్‌కు కొంత మంది వ్యక్తులు రాత్రి సమయంలో వచ్చి దౌర్జన్యంగా తాళాలు వేశారు. అందులో పనిచేస్తున్న సిబ్బందిని బయటకు నెట్టి తాళాలు వేసుకుపోవడం నగరంలో చర్చనీయాంశమైంది. రెండు, మూడు రోజులుగా ఈ ఆస్తి వ్యవహారంలో వివాదం నడుస్తూ వస్తోంది. ప్రదీప్ అనే వ్యక్తి ఇద్దరు వ్యక్తులకు ఈ ఆస్తిని అమ్మాడు. 2024 జూన్‌లో అస్త్రా క్లీనిక్ నిర్వాహకులు షరీఫ్, భార్య సుమీయలు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండగా, ఇటీవలి కాలంలో కుంటిమద్ది శివ శంకర్ అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు సమాచారం. అప్పటి నుంచి ఈ క్లీనిక్ నడుస్తున్న షాపులను ఖాళీ చేయాలని షరీఫ్, సుమీయ దంపతులపై ఒత్తిడి వస్తున్నట్టు ఆరోపణలున్నాయి. సుమీయి డబుల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ టుటౌన్ పోలీసు స్టేషన్‌ను కూడా ఆశ్రయించారు. శనివారం ఉదయం ఆమె అనంతపురం నగర డీఎస్పీని కలసి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో 15 మంది వ్యక్తులు వాహనాల్లో వచ్చి దౌర్జన్యంగా క్లీనిక్ షట్టర్‌లకు తాళాలు వేసుకుని వెళ్లారు. ఆ సమయంలో సుమియ, డాక్టర్ షరీఫ్‌లు క్లీనిక్‌లో లేరు. అందులో పనిచేస్తున్న సిబ్బంది ముగ్గురు ఉన్నారు. వారిని బయటకు గెంటి తాళాలు వేసుకుని పోయినట్టు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తెలిపారు.

100 ఫోన్ చేసినా స్పందన లేదు

సాయంత్రం నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి :సుమియ

తమ క్లీనిక్‌పై కొంత మంది వ్యక్తులు దౌర్జన్యంగా దాడి చేసి తాళాలు వేసుకునిపోయారని 100 పోన్ చేసినా ఇప్పటి వరకు పోలీసుల నుంచి కనీస స్పందన లేదని సుమీయ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం తాను డీఎస్పీని కలిసొస్తే, సాయంత్రం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు ప్పాలడుతన్న వారు వివరాలు మాత్రం చెప్పడం లేదని ఆమె తెలిపారు. తాము ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులతో ఈ ఆస్తిని కొనుగోలు చేసామని చెప్పారు. ఇప్పుడు మరో వ్యక్తికి తమది వచ్చి దౌర్జన్యం చేయడం ఎంత వరకు సబబమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని అరికట్టాలని కోరారు. తాము అప్పు చేసి మార్టిగేజ్ ద్వారా దీన్ని రిజిస్ట్రేషన్ చేసుకోలేదని చెప్పారు. డబ్బులిచ్చి నేరుగానే రిజిస్ట్రేషన్ చేసుకున్నామని ఆమె తెలిపారు. ప్రభుత్వమే తమకు అండగా నిలవాలని, లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

సాగు చేయమూలేం..



ప్రశ్నార్థకంగా వేరుశనగ సాగు
పెట్టుబడి వ్యయంతో రైతుల్లో ఆందోళన
డీజిల్ ధరల ప్రభావం... పెరిగిన ట్రాక్టర్ల అద్దెలు
భారీగా తగ్గిన సాగు విస్తీర్ణం

వ్యవసాయమే ప్రధాన జీవనధారమైన జిల్లాలో రోజురోజుకు పంటల సాగు భారం ఎక్కువ అవుతోంది. ఏటా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో ట్రాక్టర్ల అద్దెలు పెరగడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. కాడెద్దులు కనుమరుగై పోవడంతో ఆధునిక సాగు పద్ధతులతో పంటల సాగు చేపడుతున్నారు. గతంలో కాడెద్దులతోనే రైతులు సాగు పనులు చేసేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో అందుబాటులో ఉన్న ట్రాక్టర్, యంత్రాల సహాయంతోనే సాగు పనులు చేపడుతున్నారు. ఒక్కో గ్రామంలో ఐదు నుంచి పది ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. దీంతో ఇంధన డిమాండ్ భారీగా పెరుగుతోంది. పెరిగిన ఇంధన ధరలతో పంటల సాగుచేయడం కష్టమవుతోందని రైతులు వాపోతున్నారు. ఏటేటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నా.. దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరగకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రజాశక్తి-పెనుకొండ

అతివృష్టితోనో...అనావృష్టితోనో ప్రతి ఏటా ఖరీఫ్ రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ఎంతో ఆశగా వేరుశనగ పంట సాగు చేస్తూ నష్టపోతున్నారు. గతేడాది ఖరీఫ్ ముగింపు సమయంలో వరుస తుఫాన్ల కారణంగా కురిసిన భారీ వర్షాలకు వేరుశనగ పంట పొలాల్లోనే కుళ్లిపోయి కాయలు మొలకెత్తి తీవ్ర నష్టాల్ని మిగిల్చాయి. దీంతో ఈ ఏడాదైనా పంట బాగా పండి లాభాలు వస్తాయన్న ఆశతో రైతన్నలు వేరుశనగ సాగుకు సిద్ధమయ్యారు. వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పెట్టుబడులు భారంగా మారాయి. విపరీతంగా పెరిగిన డీజల్ ధరలు ఖరీఫ్ సాగుపై ప్రభావం చూపుతున్నాయి. దుక్కులు దున్ని పంటల నూర్పిడి వరకు యంత్రాలే ఆధారంగా మారాయి. పంట సాగుకు పెట్టబడులు భారంగా మారడంతో పంటసాగు భారీగా తగ్గింది. ఈసారి వేరుశనగ పంట ఆశించినంతగా లేదు.

పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ, గోరంట్ల, పరిగి మండలాల్లో ప్రతి ఏడాది ఖరీఫ్‌లో దాదాపు 25 వేల హెక్టార్లలో వేరుశనగ పంట సాగవుతోంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు గణనీయంగా తగ్గింది.

డీజిల్ ధరల ప్రభావం

పదేళ్ల కిందట రైతులు వేరుశనగ పంట సాగు చేసేందుకు కాడెద్దులు ఉపయోగించి దుక్కులు దున్ని విత్తనాలు విత్తేవారు. కాలక్రమేణా కాడెద్దులు కనుమరుగై యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. డీజిల్ ధరలు పెరుగుతుండడంతో అదనపు ఖర్చులు పెరిగాయి. డీజిల్ ధర ప్రస్తుతం రూ.వందకు చేరింది. దీంతో దుక్కులు దున్నేందుకు ట్రాక్టర్ బాడుగ భారీగా పెరిగిపోయింది. గత ఏడాది ట్రాక్టర్ బాడుగ గంటకు రూ.800 వసూలు చేస్తే ప్రస్తుతం రూ.1500లకు చేరింది. దీంతో డీజిల్ ధరల పెంపు రైతులకు గుదిబండగా మారింది. వేలాది రూపాయలు దుక్కులు దున్నుకోవడానికి వెచ్చించాల్సి వస్తోందని వాపోతున్నారు. అలాగే ఎరువుల ధరలు ప్రతి ఏడాది 30 నుంచి 40 శాతం పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఎకరా వేరుశనగ సాగు చేయాలంటే రూ.40 వేల వరకు ఖర్చు అవుతోందని రైతులు చెబుతున్నారు.

భారీగా తగ్గిన సాగు విస్తీర్ణం

ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగు భారీగా తగ్గిపోయింది. ప్రతి ఏడాది అతివృష్టి లేదా అనావృష్టితో పంట చేతికందక నష్టాలు మిగిలడం....పంట పండినా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో సాగు చేయాలంటే రైతులు ఆలోచిస్తున్నారు. ప్రతి ఏటా అప్పులు చేసి పంట సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బీడుగా భూములు వేరుశనగ సాగుకు అదను దాటుతుండంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఖరీఫ్ సీజన్ నెలలు గడుస్తున్నా పొలాలు బీడుగా కన్పిస్తున్నాయి. కొంతమంది రైతులు మాత్రమే దుక్కులు దున్నారు. ఇప్పటికే 75 శాతం పంట సాగు కావాల్సి ఉంది. వర్షాభావ పరిస్థితులతో ఇంకా ఎక్కడా వేరుశనగ పంట పూర్తి స్థాయిలోసాగు కాలేదు.

పెట్టుబడుల భారంతో పునరాలోచన

పెట్టుబడుల భారంతో వేరుశనగ పంట సాగుపై ఆలోచనలో పడ్డా. పంట సాగు చేద్దామా వద్దా అనేది అర్థం కావడం లేదు. ప్రతి ఏడాది సాగు చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నా. పెట్టుబడి రావడం లేదు. పంట పండినా గిట్టుబాటు ధర ఉండదు. దీంతో సాగుపై ఆసక్తి తగ్గింది.

గోపాల్, రైతు,
వెంకటరెడ్డి పల్లి

సాగు చేయాలంటే భయంగా ఉంది

వేరుశనగ పంట సాగు చేయాలంటే భయంగా ఉంది. ప్రతి ఏడాది పంటల్లో నష్టాలు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. డీజిల్ ధరలు పెరగడంతో ట్రాక్టర్ బాడుగలు కూడా పెరిగాయి. గతంలో కంటే పెట్టుబడి భారీగా పెరిగిపోయింది. పంట సాగు చేసినా చేతికొస్తుందన్న నమ్మకం లేదు.

రామాంజనేయులు, రైతు,
పెనుకొండ

సాగుపై అనుమానాలు వద్దు

వేరుశనగ పంట సాగుపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు. ప్రస్తుతం నూనె ధరలు పెరగడంతో మంచి ధర ఉంటుంది.వర్షం వస్తే వేరుశనగ విత్తేందుకు ఇది మంచి అదును. ఆగస్టు 15 వరకు సాగు చేసుకోవచ్చు.

కృష్ణ మీనన్ ఎడిఎ,
వ్యవసాయశాఖ పెనుకొండ

గిరిజనులు అన్నిరంగాల్లో ఎదగాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలుషితం లేని గిరిజనులు సంకల్పంతో రాణించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలోని గిరిజన భవనంలో డిటిడబ్ల్యుఒ శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసమే ప్రభుత్వాలు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణం, అభివృద్ధి, విద్య, వైద్యరంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే దినోత్సవ ప్రత్యేకత అన్నారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలివీరులు గిరిజనులు అని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని, జిల్లాలో అట్రాసిటీ కేసులకు సంబంధించి గిరిజనులకు పరిహారం చెల్లించడం లేదని, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను ఎస్‌టిల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. అలాగే గిరిజన గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం గిరిజన సంక్షేమ సంఘాల నాయకులను డిఆర్‌ఒను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కేశవనాయుడు, ఆర్‌ఎంఒ డాక్టర్ హేమలత, తహశీల్దార్ హరికుమార్, ట్రైకా డైరెక్టర్ రమేష్‌నాయక్, డివిఎంసి సభ్యులు చిరంజీవి, మోహన్, సాకే గోవింద్, జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు కేశవనాయక్, వీరాంజనేయులు, రాజునాయక్, ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలాజీనాయక్, బాబునాయక్, జడ్పిటిసి పాలే జయరామ్‌నాయక్, జివిఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శివశంకర్‌నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకులు సురేష్, గిరిజన సంఘాల నాయకులు శ్రీరాములు, అశోక్ నాయక్, సాకే. ముసలయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం : సిఐ

అనంతపురం క్రైం : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వారైనా ఉపేక్షించమని, ఉక్కుపాదం మోపి అణచివేస్తామని వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. వన్‌టౌన్ సిఐగా వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ౦.

ఎమ్మెల్యేతో భేటీ

అనంతపురం : వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నూతన సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా అయ్యారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దని ఎమ్మెల్యే సీఐకి సూచించారు. వన్ టౌన్‌లో విధులు కాస్త కష్టతరంగా ఉంటాయని రాజకీయపరంగా ఎలాంటి ఒత్తిళ్లు మీకు ఉండవన్నారు. ముఖ్యంగా ఇటీవల అధిక వడ్డీల పేరుతో మధ్యతరగతి వర్గాల వారిని వేధిస్తున్నారని.. వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చర్యలు ఉండాలన్నారు. ఇందులో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించవద్దన్నారు.

వర్షానికి నీట మునిగిన పంటలు

ప్రజాశక్తి-గుత్తి

మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో నీట మునిగాయి. 19.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ పుణ్యవతి తెలిపారు. బసినేపల్లి, లచ్చానుపల్లి, యంగన్నపల్లి, ఊటకల్లు, బేతాపల్లి గ్రామాల్లో వేరుశనగ, పత్తి, ఆముదం, కంది, మిరప పంటలు నీట మునిగాయి. వర్షానికి పొలాల్లో సుమారు అడుగు లోతుకుపైగా నీరు నిలిచింది. భారీ వర్షాలకు పంటలు నీట మునిగి భారీగా నష్టపోయామని ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. పైనున్న కర్నూలు జిల్లాలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు కురవడంతో దిగువనున్న వంకల్లో వర్షం నీళ్లు ఉధృతంగా ప్రవహించాయి. బసినేపల్లి, లచ్చానుపల్లి గ్రామాల వద్ద పెద్ద వంకపొంగి రోడ్లపై నుంచి నీరు వచ్చి ప్రవహించింది.



ఉధృతంగా ప్రవహిస్తున్న వంక



నీట మునిగిన పంట

యూరియా కొరత..!



కాంబినేషన్ తీసుకుంటేనే ఇస్తాం
అధిక ధరకు విక్రయాలు
నిబంధనలకు నీళ్లు
ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. కొంతమంది డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నప్పటికీ ఇతర వాటిని (కాంబినేషన్) తీసుకుంటే ఇస్తామని చెబుతుండడంతో అధిక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. రాయదుర్గంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎరువుల దుకాణంలో యూరియా కావాలని ఓ రైతు అడిగితే కాంబినేషన్ తీసుకోవాల్సిందే అన్నారు. దీనికితోడు రూ.750 విలువజేసే భూశక్తి, రూ.వెయ్యి విలువజేసే బయోజిమ్ బకెట్ ఎరువును తప్పనిసరిగా కొనుగోలు చేయాలని చెప్పడంతో రైతు ఖంగుతిన్నాడు. అలాగే పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఉన్న ఓ ఎరువుల దుకాణంలో రూ.270 విలువజేసే యూరియా బస్తాకు రూ.320కు విక్రయించారని రైతు వాపోయాడు.ఆగస్టు 4వ తేదీ దాకా ఉన్న ఉన్న సమాచారం మేరకు రాయదుర్గం డివిజన్ పరిధిలోని రాయదుర్గం, గుమ్మగట్ట, డి హిరేహాళ్, కనేకల్, బొమ్మనహాళ్ మండలాల్లో మొక్కజొన్న 3504 హెక్టార్లు, వరి 2471 హెక్టార్లు, సద్ద 676 హెక్టార్లు, కంది 3366 హెక్టార్లు, వేరుశనగ 7036 హెక్టార్లు, పొద్దుతిరుగుడు 320 హెక్టార్లు, ఆముదం 1148 హెక్టార్లు, చెరుకు 20 హెక్టార్లు, పత్తి 1825 హెక్టార్లలో సాగైంది. తక్కువ వ్యయం, లాభ సాటిగా ఉండడంతో బోరు బావుల కింద మొక్కజొన్న పంట సాగు గణనీయంగా పెరిగింది. వేరుశనగ మినహా మిగిలిన పంటలకు యూరియా వేయడం వల్ల పంట ఎదుగుదల బాగుంటుందనేది రైతుల అభిప్రాయం. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఎక్కువ సంఖ్యలో ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రాగా నిరాశే ఎదురవుతోంది.

రైతు సేవాకేంద్రాల్లో నిల్..

వ్యవసాయ శాఖ అధికారులు సీజన్, సాగును అంచనా వేసి కావాల్సిన ఎరువులను ఎపి మార్కెఫెడ్ ద్వారా రైతు సేవకేంద్రాల్లో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. ప్రయివేట్ డీలర్లు కావాల్సిన ఎరువుల వివరాలు జెడిఎకు నివేదిస్తే సీజన్‌ను బట్టి ఇండెంట్ ప్రకారం ఎపి మార్కెఫెడ్ ద్వారా సరఫరా చేస్తారు. సొసైటీల ద్వారా వెళ్లిన ఇండెంట్ ప్రకారం ఏపీ మార్కెఫెడ్ సరఫరా చేస్తుంది. రైతు సేవా కేంద్రాల్లో యూరియా లభించకపోవడంతో ప్రయివేట్ డీలర్లను ఆశ్రయిస్తే కాంబినేషన్ పేరిట ఇతర ఎరువులను అంటగడుతున్నారు. 74 ఉడేగోళం సొసైటీ ఆదాయానికి సంబంధించి లెక్కల్లో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా లావాదేవీలు నిలిచిపోయాయని కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు.

నిబంధనలకు నీళ్లు వదిలారు..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువుల దుకాణాలు వద్ద ఎరువుల రకాలు, ధరలు, నిల్వల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అయితే రైతుల అవసరాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని చాలామంది దుకాణదారులు ధరలు, నిల్వల పట్టికలు ఏర్పాటు చేయకపోవడంతోపాటు అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రాయదుర్గం పట్టణంలో గత జులై 16న విజిలెన్స్ అధికారులు తిరుమల ఆగ్రో సెంటర్ లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్‌కు ఫాం ఓ ఇన్యుయేషన్ లేని కారణంగా రూ.2.72 లక్షలు విలువజేసే ఎరువుల విక్రయాలను అప్పట్లో తాత్కాలిక నిలుపుదల చేశారు. యూరియా 6.525 టన్నులు, 28-28-0 రకం కాంప్లెక్స్ 2.6 టన్నులు, 20-20-013 రకం కాంప్లెక్స్ 5.2 టన్నులు గా గుర్తించి తదనంతరం 6ఎ కేసు నమోదు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఏదిఏమైనా యూరియా కొరత ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై ఎడిఎ పద్మజను వివరణ కోరగా యూరియా కొరత లేదన్నారు. ఇప్పటికే ఇండెంట్ పెట్టామని, డివిజన్ పరిధిలో యూరియా కొరత ఎక్కడ లేదన్నారు.



ప్రత్యామ్నాయ ప్రణాళికలేవీ..?

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

అదును దాటాక వానలు పడుతున్నాయి. పదునవుతున్న ఈ సమయంలో బీడు లేకుండా పంట సాగు చేసుకోవాలంటే ప్రత్యామ్నాయం వైపు రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాల్సి ఉంది. కాని పాలకులు ఇప్పటి వరకు అటువైపు దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. సీజన్ ఆరంభమైన మొదటి రెండు నెలలు వర్షాభావ పరిస్థితులు కొనసాగాయి. దీంతో సాగు గణనీయంగా తగ్గింది. ప్రధాన పంట అయిన వేరుశనగ సాగుకు గత నెలనే అనువైంది. ఈ పంట సాగు అనువైన సమయం దాటాక ఇప్పుడు వానలు పడుతున్నాయి. ఇక ఆ పంట వేసినా దిగుబడులు వచ్చే అవకాశం లేదు. కావున ప్రత్యామ్నాయం అనివార్యంగా వేసుకోవాల్సి ఉంది. కాని ప్రభుత్వం ఈ పదునులో విత్తుకునేందుకు వీలుగా ప్రత్యామ్నాయ విత్తనాలేవి పంపిణీకి సిద్ధంగా ఉంచలేదు. దీన్ని బట్టి పాలకులకు ప్రత్యామ్నాయంపై ఏ మాత్రం దృష్టి సారించలేదన్న విమర్శ ఉంది. ఇక ఆగస్టు మొదటి వారంలో వర్షాలు విస్తారంగా పడుతుండటం కొంత ఊరటనిచ్చే అంశమని చెప్పాలి. సాధారణం కంటే అతధికంగా వర్షాలు పడుతున్నాయి. రాయదుర్గం ప్రాంతంలో అధిక వర్షాలు పడుతున్నాయి. బిటిపి ప్రాజెక్టుకు నీరు వస్తున్నాయి. పుట్లూరు మండలం మినహా అన్ని మండలాల్లోనూ వర్షపాతం సాధారణం కంటే ఎక్కువే పడింది. చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. ఇక హంద్రీనీవా, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా కూడా జల్లాకు నీరొస్తోంది. అయితే సాగునీటి వినియోగంపైనా ప్రభుత్వం దృష్టి సారించలేదు. ఇప్పటి వరకు సాగునీటి సలహా మండలి సమావేశం కూడా నిర్వహించలేదు. దీంతో దిగువనున్న మిడ్‌పెన్నార్ ఉత్తర, దక్షిణ కాలువల ఆయకట్టు రైతుల్లో సాగు నీటిపై ఆందోళన, అయోమయం నెలకొంది. కాలువకు ఎప్పుడు నీరిస్తారన్నది తెలియకపోవడంతో పంటలు సాగు చేసుకోవాలా లేదా అన్నది తేల్చుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయం పట్ల ఇంకా మీనమేషాలు లెక్కిస్తోంది. సాగునీటి సలహా మండలి సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో కూడా తెలియదు. ఇరిగేషన్‌శాఖలో కీలకంగానున్న స్థానాల్లో రెగ్యులర్ అధికారులు లేరు. ఇన్‌ఛార్జులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. ఇక మంత్రులు, ముఖ్య నేతలైనా దీనిపై దృష్టి పెడతారా అంటే వారు కూడా పట్టించుకోకుండా ఉన్నారు దీంతో వ్యవసాయం రంగం అన్ని విధాలుగా నిర్లక్ష్యానికి గురవుతోందన్న విమర్శ సర్వత్రా వ్యక్తమవుతోంది. మొన్నటి వరకు నెలకొన్న వర్షాభావంపై కనీసం సమీక్ష జరిపిన దాఖలాలూ లేవు. రాబోయే రోజుల్లో తీసుకునే చర్యలపైనా రైతులకు భరోసా కల్పించే ప్రయత్నామూ జరగలేదు. అయితే రైతులకు ప్రభుత్వం ఈ నెలలో అన్నదాత సుఖీభవను ఇచ్చింది. కేంద్రం నిధులతో కలిపి మొదటి విడత ఏడు వేల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేసింది. ఇది ఈ వారంలో రైతులకు ఊరట కల్పించే అంశంగా ఉంది. ఎరువుల కొరతలేదని చెబుతున్నప్పటికీ ఆచరణలో కొన్ని చోట్ల పంపిణీలో సమస్య ఉంది. సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికవడ్డీ వ్యాపారుల ఆగడాలు మరోమారు వెలుగులోకి వచ్చాయి. అనంతపురం నగరంలో బ్యాంకు చిరుద్యోగి ఒకరు అధిక వడ్డీ వ్యాపారుల ఒత్తిడికి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది.



ప్రజాశక్తి
www.prajasakti.com

విజయంలో అక్కచెల్లెమ్మల పాత్ర కీలకం

రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-అనంతపురం

తన విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్దఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని వివరించారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం


సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

ప్రజాశక్తి-గుంతకల్లు

సెలూన్ దుకాణాలకు నెలకు 200 యూనిట్ల ఉచితంగా కరెంటు అమలు చేస్తూ జీవో విడుదల చేయడంపై నాయీ బ్రాహ్మణులు శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు నాయీ బ్రాహ్మణుల సెలూన్ దుకాణాలకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయడం సంతోషకరమన్నారు. బీసీలకు దైవంగా ఉండే పార్టీ టిడిపి అన్నారు. ఎన్‌డిఎ కూటమి ఇచ్చిన హామీల్లో మొదటి హామీ ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేల జీతం పెంచడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వై.వేణుగోపాల్, ఉపాధ్యక్షులు మాణిక్యం, సహాయ కార్యదర్శి ప్రమేష్ బాబు, సహా కార్యదర్శిలు వీరాంజనేయులు, రవికుమార్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ


మహాసభలో మాట్లాడుతున్న
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-గుంతకల్లు

కేంద్రంలోని మోడీ సర్కారు దొంగఓట్లతో మూడోసారి గద్దెనెక్కి వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. శనివారం సిపిఐ 14వ పట్టణ మహాసభలను పురస్కరించుకుని పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన పాత బస్టాండులో ఏర్పాటు చేసిన బహిరంగలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై లక్షల దొంగ ఓట్లు రాసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ నిలదీస్తే ఎన్నికల కమిషన్ అధికారి కొట్టిపారేయడం అనుమానాలకు తావిస్తుందన్నారు. బెంగళూరులోని సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు లక్ష దొంగ ఓట్లు రాసుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు .దొంగ ఓట్ల ద్వారానే మోడీ మూడోసారి అధికారం చేపట్టారన్నారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని బీహార్ లో కూడా 65 లక్షల ఓట్లు తొలగించారన్నారు. బ్లాక్‌మనీ వెలికి తీస్తానన్న మోడీ మాట తప్పారని ధ్వజమెత్తారు. పేదరిక నిర్మూలనకు కృషి చేయకుండా కార్పొరేట్ సంస్థలతోపాటు అదానీ, అంబానీలకు మాత్రం లక్షలాది కోట్లు దోచి పెట్టారన్నారు. దేశంలోని అన్ని పార్టీలను ఏకం ఏకతాటిపైకి తెచ్చి మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టబో తున్నామన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ అప్పులు చేయడంలో స్పీడ్ పెంచిందని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలోనే రూ.1.75 లక్షల కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. కేవలం అమరావతికే రూ 31 వేల కోట్లు వెచ్చించారన్నారు. రాష్ట్రంలో లంచాలు లేకుండా ఏ ఒక్క పని జరగడం లేదని మండిపడ్డారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి పెట్రేగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, జిల్లా నాయకులు రాజేష్‌గౌడ్, విల్సన్ బాబు, గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్, మండల కార్యదర్శి రాముదాయల్, తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం

రూ.15 లక్షల నష్టం


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో ఉన్న వస్త్ర దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని రూ.15 లక్షల దాకా నష్టం వాటిల్లింది. శనివారం ఉదయం సంబంధిత రెడీమేడ్ వస్త్ర దుకాణం నుండి మంటలు వస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుని ఉంటుందని తెలుస్తోంది. అగ్ని ప్రమాదం కారణంగా దుకాణంలో ఉన్న వస్త్రాలు కాలిపోయి రూ. 15 లక్షల పైబడి నష్టం వాటిల్లినట్లు బాధిత యజమాని వాపోయారు.

వాల్మీకులకు అండగా ఉంటా

విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

వాల్మీలకు అండగా ఉంటూ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని ఉప్పరాల గ్రామంలో వాల్మీకి విగ్రహానికి మూడు రోజుల నుంచి ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి శనివారం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధికి తనవంత సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వాల్మీకులు కూడా ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు భర్త భాస్కర్, ఎంపిటిసి భర్త నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవింద్‌రెడ్డి, భారీ సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.

14నెలల్లో రూ.1.75 కోట్ల సిఎంఆర్‌ఎఫ్ నిధులు

చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తిఅనంతపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి రూ.1.75 కోట్ల సిఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆరుగురు బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6.50 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్‌రెడ్డి ఒకరికి కూడా ఇలాంటి సాయం చేయలేదని విమర్శించారు. ఆయన పాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకుపైగా ఇళ్ల వద్దకు వెళ్తే ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు రూ.47వేల కోట్లు బీసీలకు కేటాయించారన్నారు. రూ.10వేల కోట్లు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు రూ.7వేల అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రూ.9.50లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడంతోపాటు 8.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. 2027కు పోలవరం పూర్తి చేస్తామని, అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాలువను 1800 క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యానికి పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి అహ్మద్, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, రామకృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

కమనీయం రంగనాథుని కళ్యాణం


రంగనాథుని కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని జక్కలచెరువు గ్రామంలో బొలికొండ రంగనాథ స్వామి కల్యాణం శనివారం కమనీయంగా సాగింది. ప్రతిఏటా శ్రావణ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించే కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అర్చకులు సతీష్, ఆలయ అర్చకులు పలుకూరి రవి కుమార్, లిఖిల్, నవీన్, ఉదయ్, చేతన్ వేకువజాము నుంచి స్వామికి మహా మంగళహరతి, శాంతి హోమం, అభిషేకం, కాగడ హారతి, సంప్రోక్షణ, హోమం, తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో శ్రీదేవి, భూదేవితో రంగనాథుడికి అంగరంగ వైభవంగా కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.సూర్యప్రతాప్, ఎంపిటిసి జింకల నారాయణస్వామి, సర్పంచి సుహాసిని, ఆలయ ఈఓ శోభ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా యాదవ్, మాజీ ఎంపిటీసీలు రాజన్న, వెంకటనారాయణ, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణమ్మ, నాయకులు డేగా మద్దిలేటి, స్టోర్ డీలర్ రామాంజి, ఆలయ సిబ్బంది రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

'బాబు హామీలకు మోసపోయిన ప్రజలు'


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంరూరల్

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలతో ప్రజలు మోసపోయారని వైసిపి నాయకులు విమర్శించారు. శనివారం కంబదూరు మండలంలోని నూతిమడుగు పంచాయతీలో 'బాబు షూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు.. మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి నీలి శంకరప్ప, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ రామ్మోహన్ మాట్లాడుతూ మోసం, దగా అంటేనే చంద్రబాబు గుర్తుకు వస్తారన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మోసపు హామీలు ఇచ్చే వస్తారన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, అరెస్టులతో పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భీమేష్, రాళ్ల అనంతపురం అమర్, కర్తనపర్తి శివ, మారన్న, లింగమూర్తి, వడ్డే వెంకటప్ప, నూతిమడుగు రాము, బొమ్మయ్య, ఆనంద్‌చౌదరి, కిరణ్, దాదు, ఫయాజ్, రవి, చిన్న ఎర్రిస్వామి, తిప్పేపల్లి నారాయణప్ప, హరిజన గోవిందరెడ్డి, బోయ గురుమూర్తి, తిమ్మరాయుడు, ఓబులయ్య, రాజగోపాల్, బొమ్మన్న, రాజగోపాల్, రమేష్, పవన్, వసంత్, సాయి, కావలి ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడు ఆధ్వర్యంలో శనివారం 'బాబు షూరిటీ–మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు.. మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తిరుపాలు, కేశవరెడ్డి, శేఖర్, ముత్యాలరెడ్డి, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, గుర్రప్ప, వెంకటేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తుల తాకిడి


భక్తులతో కిటకిటలాడుతున్న కసాపురం ఆంజనేయస్వామి ఆలయం

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మూడవ శనివారాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రముఖమైన కసాపురం, నేమకల్లు, మరడి ఆంజనేయస్వాములను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఇందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు అర్చన, అభిషేకాలు చేశారు. తర్వాత బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంకాలం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి సహిత ఉత్సవమూర్తులను యాగ మండపంలో కొలువుదిర్చి అర్చన, అభిషేక, హోమాలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను గజవాహనంపై కొలువుదిర్చి కసాపురం మాడవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ వాణి, ఎఇఒ వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు గరుడ స్వామి, ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లులో వెలసిన ఆంజనేయస్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి వెండి కవచం, సువర్ణ కిరీటం ధరించి తమలపాకుల పూజ, కుంకుమార్చన చేశారు. భక్తులకు ప్రభుత్వ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం ఏర్పాటు చేసినట్లు ఆలయాధికారి నరసింహారెడ్డి తెలిపారు.

కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-పుట్లూరు

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించేందుకు కేంద్ర బృందం శనివారం మండలంలోని మడుగుపల్లి, మడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో పర్యటించింది. ఇందులో భాగంగా నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు సాంబశివరావు, సబ్బటి నవ్య బృందం సుమారు 11 డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన పనులను పరిశీలించారు. ముఖ్యంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సచివాలయం–7లో రికార్డులు, జాబ్‌కార్డులు, వర్క్‌ఫైల్స్, తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా గ్రామసభ నిర్వహించి అన్నిశాఖలకు సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడారు. వీటితోపాటు అన్ని విభాగాలకు సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పుల్లారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ శివప్రసాద్, ఎపిఒ తులసీప్రసాద్, ఇసి అజన్‌కుమార్, పిఆర్ ఎఇ నరసింహారెడ్డి, హౌసింగ్ ఎఇ సంధ్య, ఐకెపి ఎపిఎం వెంకటరామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


దానిమ్మ తోటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ఘనంగా సాంస్కృతిక భాషా దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో శనివారం సాంస్కృతిక భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శాస్త్రీయ భాష సంస్కృతాన్ని రక్షించేందుకు ప్రచారం చేయాలన్నారు. పండితులుగా, యోగులుగా, కవులుగా, రుషులుగా, గొప్ప నాయకులుగా, తీర్చిదిద్దడానికి సంస్కృతం చాలా ఉపయోగపడిందన్నారు. సాంస్కృతిక శాఖాధిపతి అంకే ఆదెప్ప మాట్లాడుతూ దేశంలో సంస్కృతం ఒక క్లాసికల్ భాష అన్నారు. నాగరికత మూలాలను అన్వేషించడం, అర్థం చేసుకోవడం, కొనసాగించడానికి సంస్కృతంను సజీవంగా ఉంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ శాఖాధిపతి శ్రీనివాసులు, తెలుగు శాఖాదిపతి మురళి, ఎఒ శ్రీనాథ్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.


కల్వర్ట్ పని చేస్తున్న కార్మికులు

పి.4 స్ఫూర్తితో కల్వర్టుల నిర్మాణం

ప్రజాశక్తి-అనంతపురం

ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన పి.4 విధానం ఆదర్శం, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో 42వ డివిజన్ టిడిపి నాయకుడు ఓంకార్‌రెడ్డి సొంత నిధులతో రెండు కల్వర్టులను నిర్మించారు. ఆయా కల్వర్టులు శిథిలావస్థకు చేరుకోవడంతో డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా విద్యార్థులు, వయోవృద్ధులు రోడ్డు దాటడానికి కూడా అయ్యేది కాదు. విషయం తెలుసుకున్న ఓంకార్‌రెడ్డి సొంత నిధులు రూ.60వేలతో పాత కల్వర్టుల స్థానంలో నూతనంగా రెండు కల్వర్టులను నిర్మించారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ బోయ రాము, భూత్ ఇన్చార్జులు రామాంజనేయులు, బోయ శ్రీనివాసులు, మెడికల్ బాబా, డిఎం బాషా, చంద్రమౌళినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

రాయదుర్గం : యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ దినోత్సవ వేడుకలను అధ్యక్షులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువకులే దేశానికి దిశానిర్దేశం అన్నారు. మున్ముందు ఉందని భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీ స్ఫూర్తి ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వడ్డే జయన్న, మంజు, మైనారిటీ ప్రెసిడెంట్ బిలాల్, రాఘవేంద్రారెడ్డి, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు

శింగనమల క్రాస్‌లో అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

శింగనమల : శ్రావణమాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం సమీపంలోని మరువకొమ్మ వద్ద అన్నదానం చేశారు. రుష్య శృంగముని, చెరువు నిర్మాత రంగరాయుల జ్ఞాపకార్థం అన్నదానం చేసినట్లు రామచరణ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన దాతలు నగేష్, సి.ముత్యాలు సోదనపల్లి పేట ఆదినారాయణ, చాకలి మునీంద్ర, నరేష్, పెద్ద వెంకటప్ప, శంకర, గంగరాజు, గురుస్వామి, జయరాముడు, పత్రా ప్రసాద్, మోహన, వెంకట్‌రాముడు, రుశింగమయ్య, టెంకల నారాయణస్వామి, నల్లప్ప, ఎర్రప్ప, ఎర్రిస్వామి, ఆదిరెడ్డి, ఆదినారాయణ, శేష, వడ్డే బాలన్న, రాజు, రైతులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

పుట్లూరు : మండలంలోని సుబ్బరాయసాగర్ చెరువు నుంచి బొప్పేపల్లి చెరువుకు 0.1 టీఎంసీల నీరు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో భాగంగా పూడికతీత పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదివారం హాజరుకానున్నట్లు మండల టిడిపి నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

గుత్తి : పెన్షనర్ల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షుడు కె.అబూబకర్, కార్యదర్శి కె.రామ్మోహన్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పట్టణంలోని పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్.సి ప్రకటించి, మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. పెన్షనర్లకు బకాయి డిఎలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు, నాయకులు షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం


నేత్రదానం చేస్తున్న నర్మదయ్య కుటుంబ సభ్యులు

అనంతపురం : సాయి ట్రస్టు ద్వారా నర్మదమ్మ (82) కళ్లను కుటుంబ సభ్యులు దానం చేశారు. అనంతపురం సాయినగర్ 3వ క్రాస్‌కు చెందిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంత ఆచార్యులు పద్మనాభయ్య సతీమణి నర్మదమ్మ గతరాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సాయి ట్రస్టు బృందం మృతురాలి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన నర్మదమ్మ కుమారులు కుమార్, కిషోర్‌కు నేత్రదానం చేసేందుకు ముందుకు రావడంతో ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రికి చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ ప్రసాద్ రెండు నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్టు విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం

యాడికి : శ్రావణ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శనివారం సత్యనారాయణ స్వామివ్రతం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక భక్తి గీతాలు ఆలపించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పలువురు పాల్గొన్నారు.

బెలుగుప్ప : స్థానిక విఘ్నేశ్వర ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పురోహితులు రాంబాబు భక్తులతో వ్రతాన్ని చేయించారు. అనంతరం మంగళ హారతి నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు దాతలు పద్మ గోవింద భార్య అలివేలమ్మ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల తాలూకా కార్యవర్గం ఎన్నిక

గుత్తి : గుత్తి తాలూకా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుత్తిలోని ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎన్నికలు నిర్వహించారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ గుత్తి తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా పెద్దవడుగూరు ఎంపీడీఓ కార్యాలయ టైపిస్ట్ బి.శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పెద్దవడుగూరు జెడ్పీ హెచ్‌ఎస్ రికార్డు అసిస్టెంట్ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి హరినాథ్, సంయుక్త కార్యదర్శిగా జయప్రద, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా మురళీధర్, లక్ష్మిదేవినిఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కోట 8వ వార్డు ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్‌గౌడ్ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.











ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

అనంతపురం జిల్లా | ఆదివారం 10-08-2025 | 8 పేజీలు



45 ఏళ్ల ప్రజాశక్తి

అప్రతిహత ప్రస్థానం

వార్త 4లో





















'అటానమస్' నుంచి వర్సిటీ వైపు అడుగులు

ప్రతి సంవత్సరం 400కుపైగా ఉద్యోగావకాశాలు

అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ అనంతరాముడు



ప్రజాశక్తి - అనంతపురం

సాధారణ వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చిన అనంతరాముడు 1972లో బీఏ డిగ్రీ పూర్తిచేసి బ్యాంక్ ఉద్యోగానికి హైదరాబాద్ బయలుదేరాడు. అప్పటికే తాత, తండ్రికి వ్యవసాయంలో తోడుగావుంటూ పంటల దిగుబడిని మద్రాసు మార్కెట్లో అమ్మివచ్చేవాడు. సొంతూరితోపాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు మనమే వ్యవసాయకూలీ పనిని కల్పిస్తున్నాం, పదిమందిని జీతం పెట్టుకున్నాం. మనం ఇంకొకరివద్దకు జీతం వెళ్లడమేంటని వారు అడ్డుకున్నారు. జీతానికి వెళ్లడంకాదు జీతాలు ఇచ్చేస్థాయికి మనం ఎదగాలన్న కుటుంబ పెద్దల సూచన అనంతరాముడి ఆలోచన మార్చివేసింది. ఈ నేపథ్యంలో వ్యవసాయంలోని లోపాలను గుర్తించి అధునాత పద్ధతిలో పంటలు పండించేస్థాయికి చేరుకున్నాడు. అన్నదానం కంటే విద్యాదానం గొప్పదని భావించిన అనంతరాముడు.. విద్యారంగంవైపు ప్రయాణించారు. ఎస్కేయూ దగ్గర ఇటుకలపల్లి సమీపంలోని జైన్ రోడ్డు పక్కన అనంతలక్ష్మి విద్యా సంస్థల పేరుతో 2008లో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేశారు. నాలుగు గదులు, 240మందితో బీటెక్ ఇంజనీరింగ్ కళాకా లను ప్రారంభించి నేడు 8 బ్రాంచ్ (కోర్సు)లు, 1380 సీట్లతో అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలగా తీర్చిదిద్దారు. ప్రతి సంవత్సరం 400 మందికిపైగా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తూ వారిని సొంతకాళ్లపై నిలబెడుతున్నారు. కళాశాలలో మెరుగైన ఇన్‌ఫ్రా స్ట్రక్చర్, అదు నాత ల్యాబ్లు, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల్లో జాతీయ సంస్థలైన న్యాక్, ఎన్బీఏ, ఐఎస్ఓ ఆక్రిడిటేషన్ గుర్తింపునిచ్చాయి. అటానమస్ కళాశాల నుంచి వర్సిటీవైపు అడుగులు వేస్తున్నట్లు వివరించారు.

ప్రజాశక్తితో ఆయన ప్రముఖ విద్యావేత్త అనంతలక్ష్మి గ్రూప్ ఆఫ్ చైర్మన్ ముళ్లగూరు రాముడు మాట్లాడుతూ



చైర్మన్ ముళ్లగూరు రాముడు



డైరెక్టర్ ముళ్లగూరు రమేష్

ఉద్యోగం ఉన్నా.. జిల్లాపై ఉన్న మమకారంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తమవంతు సేవ చేయాలన్న లక్ష్యంతో విద్యారంగంలోకి అడుపెట్టినట్లు తెలిపారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో ఆ రంగంలో గొప్ప ఖ్యాతి సంపాదించుకున్న తర్వాత కరువు జిల్లా అనంతలో తమవంతుగా విద్యారంగంలో సేవ అందించేందుకు ముందుకొచ్చామన్నారు. దీంతో ఉన్నతస్థాయి విద్యను చేరువ చేసేందుకు ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించామన్నారు. విదేశాల్లో ఉన్నత స్థాయి తమ కుమారుడు రమేష్‌నాయుడు తమ సంకల్పానికి పునాది వేశారన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను అందించి ఉపాధి కల్పనకు చేయూతనివ్వాలనే సదుద్దేశంతో దేశానికి తిరిగి వచ్చి ఇంజినీరింగ్ కళశాలను స్థాపించామన్నారు. అప్పటి నుంచి వ్యాపార దృక్పథంతోకాకుండా సేవాభావంతో నాణ్యమైన ఉన్నత స్థాయి విద్యను అందించి నేడు వేలాది మందికి ఉపాధి కల్పన కల్పించడంలో తమ కుటుంబం భాగస్వామ్యం అయిందన్నారు. దేశ, విదేశాల్లో సైతం అనంతలక్ష్మి కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. తద్వారా రాష్ట్రంలో, రాయలసీమ జిల్లాల్లో అనంతలక్ష్మి కళాశాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆస్థాయిలో అంకితభావంతో తమతో పాటుగా తమ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అందరి సమిష్టి కృషితో తమ సంస్థ అగ్రగామిగా నిలిచిందన్నారు. అందరి సహకారం, విద్యావేత్తల కోరిక మేరకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 'అనంతలక్షి' ఇంటర్‌నేషనల్ స్కూల్‌ను ప్రారంభించామన్నారు. సువిశాలమైన పదెకరాల స్థలంలో ఎసి క్యాంపస్‌ను నిర్మించినట్లు చెప్పారు. పాఠశాలలో వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదపాయాలతో, ప్రీ ప్రైమరీ నుంచి మాంటిస్సోరీ ల్యాబ్ సౌకర్యం, అవుట్‌డోర్, ఇండోర్ ఆటలకు అనువుగా, హార్స్ రైడింగ్, స్విమ్మింగ్, రైఫిల్ సూటింగ్, ఆరోగ్యం రీత్యా వైద్యుల సదుపాయం, సెమి రెసిడెన్సియల్ సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. నాణ్యమైన విద్యను అందించి ఆరోగ్యవంతమైన సమాజానికి అనంతలక్ష్మి విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. అంతర్జాతీయంగా పలు సంస్థలతో ఒప్పందం ద్వారా బాహ్యప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో కింది స్థాయి నుంచి నాయకత్వ లక్ష్యణాలు, మానవత్వం, సమాజం పట్ల బాధ్యత, కుటుంబం తల్లిదండ్రుల ప్రాధాన్యత, పోటీ ప్రపంచంలో స్థాయిని అధిగమించేందుకు కావాల్సిన అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు సుదీర్ఘకాలంగా విద్యారంగంలో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో అత్యాధునిక కెమిస్ట్రీ ల్యాబ్, బయోలజీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, మీడియా రూం, డాన్స్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్, మల్టీపర్పస్ ల్యాబ్, లైబ్రరీ, మ్యూజిక్ స్టూడియో, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, క్రికెట్, ఫుడ్‌బాల్, హాకీ, క్యారమ్స్, టేబుల్ టెన్నీస్ వంటి అన్ని రకాల సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మోడ్రన్ కిచెన్, ఎసి బస్ సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతలక్ష్మికి ప్రజల నుంచి ఆత్యంత ఆదరణ లభిస్తోందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వివరించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో 'ఎడిఫై' స్కూల్



సిఇఒ మెరార్డియ, చైర్‌పర్సన్ కామేశ్వరి

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఎడిఫై స్కూళ్లు ప్రారంభిస్తున్నట్లు ఎడిఫై విద్యాసంస్థ ల సిఇఒ గౌరవ్ మొరార్డియ, చైర్‌పర్సన్ సి. హెచ్ కామేశ్వరి, ప్రిన్సి పల్ ప్రజిత్‌నాయర్ తెలిపారు. ఆది వారం బుక్కరాయసముద్రం మండల ం వడియంపేట వద్ద ఉన్న పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ ంలో వారు మాట్లాడుతూ బలరామ్‌నాయుడు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడిఫై విద్యాసంస్థ అత్యున్నత ప్రమాణాలతో మీ ముందుకు వచ్చిందన్నారు. సొంత స్థలంలో ప్రపంచ స్థాయి కరికులం అందించే దిశలో ఎడిఫై పాఠశాల అత్యున్నత ప్రమాణాలతో సిద్ధమైందన్నారు. 2003లో హైదరాబాదులో ప్రారంభమై రెండు దశాబ్దాల్లో 200 ప్రైమరీ సెక్షన్ పాఠశాలలను 54వ హైస్కూలింగ్ పాఠశాలగా అనంతపురంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలు కలిగిన కేం బ్రిడ్జ్ యూనివర్సిటీ మెటీరియల్ తమ సంస్థ ఉపయోగిస్తున్నట్లు వివరించారు తల్లితండ్రులు ఒకసారి ఆలోచించి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎడిఫైని సందర్శించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అనంతపురం ఎడిఫై డైరెక్టర్లు ప్రవీణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎడిఫై విద్యాసంస్థల సిఇఒ గౌరవ్ మొరార్డియ, చైర్‌పర్సన్ సి.హెచ్ కామేశ్వరి, ప్రిన్సి పల్ ప్రజిత్‌నాయర్

అనంత ఎడిషన్‌కు 8 ఏళ్లు..!



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి అప్పటి మంత్రి ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది(ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్ధేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.



తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 80 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 45 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పునఃప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం



ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్ణప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.



ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

సీమ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర థామస్ మన్రో

ఆదర్శవంతమైన పాలన అందించిన బ్రిటీష్ దొర

జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైత్వారీ పద్ధతి అమలు

భారత సంస్కృతిపై భక్తి, గౌరవాలు

తెలుగు భాష నేర్చుకున్న మహనీయుడు



సర్ థామస్ మన్రో



మన్రో సమాధి

ప్రజాశక్తి - గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన స్రవంతితో కలిసిపోయి ఉదార స్వభావం చాటుకున్నారు మన్రో. 19వ శతాబ్దం తొలి దశలో నాటి రాయలు కీర్తిని మన్రో మరోసారి తలపించారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే తనువు చాలించారు మన్రో.

ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటీష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నికగన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు మన్రో.

1807వ సంవత్సరంలో దత్త మండలాలకు ప్రిన్సిపల్ కలెక్టర్‌గా వచ్చిన మన్రో రాయలసీమలో చెల్లాచెదురుగా ఉన్న తెలుగు ప్రాంతాలను 4 జిల్లాలుగా ఏర్పాటు చేయడంతో పాటు వాటిని విభజించి రాయలసీమ స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆయన కార్యాలయం ఆనాడు అనంతపురంలో ఉండేది. దత్త మండలాలను 37 తాలూకాలుగా విభజించారు. బళ్లారి, కోడికొండ, సిద్ధవటంలలో ఉన్న కలెక్టర్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి కోడికొండను బళ్లారి జిల్లాలో కలిపి సిద్ధవటంలో ఉన్న కార్యాలయాన్ని కడపకు మార్చి కడప జిల్లాగా రూపొందించారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం సబ్ డివిజన్లను బళ్లారి ప్రాంతం నుంచి వేరు చేసి అనంతపురంలో ఏర్పాటు చేశారు. అప్పటికే పెద్ద జిల్లాగా ఉన్న కడప జిల్లా నుంచి కంభం, దూపాడు, కోవెలకుంట్ల ప్రాంతాలను వేరు చేసి కర్నూలు జిల్లాగా మార్చారు. కడప జిల్లా నుంచి వాయల్పాడు, మదనపల్లె ప్రాంతాలను ఉత్తర ఆర్కాట్‌లోని మరికొన్ని ప్రాంతాలను కలిపి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైతులకు ఉపయోగకరంగా ఉండేందు వీలుగా రైత్వారీ పద్ధతిని ఆయన తన రెవెన్యూ విధానంగా రూపొందించారు. ఇది మన్రో విధానంగా చరిత్ర ప్రసిద్ధికెక్కింది. పంట కాలువలు, బావుల నిర్మాణానికి హితోధికంగా ప్రభుత్వ ధన సాయం అందించారు. బీడు పడ్డ చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టారు. గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయించారు. అతను ఏ గ్రామనికి వెళ్లినా ఆ గ్రామ ప్రజలలో మొక్కలు నాటించి వనాలు పెంచమనేవాడు. అందుకు ఆయన పారితోషికాలు సైతం ఇచ్చేవాడు.

ఈయన కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాయలసీమలోని ప్రజలు కరువు కాటకాలతో తల్లడిల్లిపోతుంటే వారి బాధను చూడలేక ఉన్నతాధికారుల అనుమతి కోసం నిరీక్షించక అన్ని చర్యలు తీసుకున్నారు. సీమలో అస్తవ్యస్తంగా ఉన్న న్యాయ వ్యవస్థతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి సక్రమ పద్ధతిలో రూపొందించారు. జిల్లా, తాలూకా ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేశారు. భారత సంస్కృతి పట్ల మన్రోకి ఎనలేని భక్తి గౌరవాలు ఉండేవి. తెలుగు వారితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న ఆయన తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్చుకున్నారు. తెలుగు జిల్లాలో పని చేసే ప్రతి బ్రిటీష్ అధికారి తెలుగు భాషని ఖచ్చితంగా నేర్చుకోవాలి అనే నిబంధన సైతం పెట్టారు. ఫలితంగా ప్రజలు తమ బాధలు ఏమి చెబుతున్నారనే విషయం అధికారులకు, అధికారులు ఏం మాట్లాడుతున్నారనే విషయం ప్రజలకు అర్థమయ్యేది. తద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి. పరాయి దేశీయుడైన మన్రో రాయలసీమ రైతులు, ప్రజల కష్టాలను చూసి ఆ కష్టాలు తానే స్వయంగా అనుభవిస్తున్నట్లు ఆయన నిత్యం చలించిపోయేవారు. ఆయన కింద పని చేసే అధికారులు మన్రోపై ఈర్ష్య చెంది మన్రో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని బ్రిటీష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాయలసీమ వాసులు బ్రిటీష్ ఉన్నతాధికారుల చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మన్రో నిర్మింపజేసిన గృహం ఒకటి నేటికీ గుత్తి పట్టణంలో ఉంది. ఆయన అధికారిక పర్యటనకు వచ్చిన ప్రతిసారీ అధికారులతో చర్చలు జరిపేవారు. ప్రస్తుతం ఆ విడిది గృహాన్నే మన్రో సత్రంగా పిలుస్తున్నారు. ఇది కూడా కొంత వరకూ శిథిలావస్థకు చేరుకుంది. మహోన్నత వ్యక్తి అయిన సర్ థామస్ మన్రో కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు 'కలరా' వ్యాధి సోకి బాధపడుతూ తిరుగు ప్రయాణంలో గుత్తి పట్టణానికి రాగా 1827 జూలై 6వ తేదీ గుత్తిలోనే తుది శ్వాస విడిచారు. మరుసటి రోజు అనగా 7వ తేదీ మన్రో పార్థివ దేహాన్ని గుత్తి కోట సమీపంలో సమాధి చేశారు. దీన్ని పునరుద్ధరించక పోవడం వల్ల సగ భాగం శిథిలమైపోయింది. అతని సమాధి వద్దనే ఆ కాలంలో మరణించిన ఆంగ్లేయుల ఉద్యోగుల సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ వారు వాటిని స్వాధీనం చేసుకున్నారే కానీ మన్రో సమాధిని పునరుద్ధరించలేకపోయారు. రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన ఆయన(మన్రో) స్మృతికి చిహ్నంగా సమాధిని పునరుద్ధరించాలి. ఆయన సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం కావాలి. ఆయన పాలన నేటి పాలకులకు గురుబోధ కావాలి.



మన్రో సత్రం



ప్రజాశక్తి రూపొందించిన డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఇబి దేవి, ప్రజాశక్తి సిబ్బంది

విలువలు ఉన్న పత్రిక 'ప్రజాశక్తి'

ప్రముఖుల అభిప్రాయం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షంగా అందిస్తున్న ఏకైక దినపత్రి ప్రజాశక్తి అని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఇబి భ్రమరాంబికాదేవి ప్రశంసించారు. స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ప్రజాశక్తి రూపొందించిన డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక అన్నికోణాల్లో అన్నిరంగాల్లో ప్రజల పక్షాన నిలబడి సమస్యల సాధనకు పరిష్కారాల వైపు పయనించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే దిశలో ప్రత్యేక అనుబంధాన్ని తీసుకురావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మేనేజర్ నాగసముద్రం వేణుగోపాల్, సర్కులేషన్ ఇన్‌ఛార్జి డేవిడ్, మురళి, రవికుమార్, రవిచంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రజల పక్షం...

సమాజంలో సుదీర్ఘకాలంగా విలువలకు కట్టుబడి పని చేస్తున్న ఏకైక దినపత్రిక ప్రజాశక్తి అని జిల్లా విద్యాశాఖ అధికారి మండల ప్రసాద్‌బాబు అన్నారు. స్థానిక ఆర్డీటీ ప్రత్యేక పిల్లల పాఠశాల ప్రాంగణంలో ప్రజాశక్తి రూపొందించిన ఎడ్యుకేషనల్ ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగానికి వన్నెతెచ్చిన పత్రికల్లో ప్రజాశక్తి ఒకటి అన్నారు. భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని పంచేందుకు విలువలను వివరిస్తూ నడుస్తున్న పత్రిక అన్నారు. ప్రస్తుత సమాజంలో కమర్షియల్ రంగం పోటీతత్వాన్ని తట్టుకుని పని చేస్తున్న ప్రజాశక్తిని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్, సిబ్బంది రవిచంద్ర, రవికుమార్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి రూపొందించిన ఎడ్యుకేషన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న డిఇఒ ప్రసాద్‌బాబు ప్రజాశక్తి సిబ్బంది



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి సమాచార శాఖ మంత్రి, ప్రస్తుత ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు



రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వాల నిర్లక్ష్యం..!

"ప్రభుత్వాలు.. పాలకులు మారుతున్నారు తప్ప ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధి మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అభివృద్ధిపై పాలకులకు చిత్త శుద్ధి కొరవడింది. వ్యక్తి స్వార్థం.. వ్యక్తిగత ప్రయోజనమే రాజకీయాల్లో కన్పిస్తోంది. వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి ఇలా అన్నింటిపై నిర్లక్ష్యం కారణంగా జిల్లా అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. సమస్యలను ఎలుగెత్తి చాటుతూ, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ఉన్న ప్రజాశక్తి లాంటి పత్రికలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది." అని పలువురు వ్యక్తలు పేర్కొన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం ఎన్జీవో హోంలో ప్రజాశక్తి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జులై 18న నిర్వహించారు. ప్రజాశక్తి సిబ్బంది రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా సమగ్రాభివృద్ధిపై పలువురు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

- పాలకులకు కొరవడిన చిత్తశుద్ధి
- ప్రజా ఆధారిత రంగాలు నిర్వీర్యం
- విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులపై దృష్టి సారించాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు
- జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రజాశక్తి ఆధ్వర్యంలో చర్చా వేదిక

బనకచర్లతో లాభం కంటే నష్టమే ఎక్కువ



రాయలసీమ జిల్లాలకు 200 టిఎంసిల నీటిని తీసుకొచ్చే లక్ష్యంగా బనకచర్ల వంటి గొప్ప ప్రాజెక్ట్‌ను నిర్మిస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతుండటం హాస్యస్పదంగా ఉంది. బనకచర్ల ప్రాజెక్టుతో లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నాయన్న సత్యాన్ని పాలకులు గ్రహించాలి. బనకచర్ల విషయంలో ఢిల్లీ పెద్దలను భాగస్వామ్యం చేసి రెండు రాష్ట్రాల మధ్య తగాదాలను వారి చేతుల్లో పెట్టి చట్టబద్ధంగా మార్చే ప్రయత్నం చేశారు. కృష్ణా, గోదావరి జలాల మొత్తం వివాదాలు ఏమున్నాయో పరిశీలించడానికి నిపుణుల కమిటీ వేశారు. రెండు రాష్ట్రాలు సమస్యను కేంద్రం వద్దకు తీసుకెళ్లడం, కమిటీలు వేయడంతో అంటే ఢిల్లీ పెద్దలు అజమాయిషీలోకి వెళ్లడమే అన్న అంశాన్ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గ్రహించలేక పోయారు. ఎన్నికల్లో లబ్ధి కోసం భవిష్యత్‌లో నిపుణుల కమిటీ తెలంగాణాకే మొగ్గుచూపే అవకాశం ఉంది. సీనియర్ ముఖ్యమంత్రిని అని చెప్పుకునే నారా చంద్రబాబు నాయుడుకు ఇది తెలియనట్లు వ్యవహరించడడం బాధాకరం.

వి.రాంభూపాల్; సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు

బనకచర్ల.. మోసపూరిత హామీ



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం చెబుతున్న బనకచర్ల ప్రాజెక్టు ఓ మోసపూరిత హామీ. ఈ ప్రాజెక్టు 50 సంవత్సరాలైన పూర్తి కాదు. అలాంటిది త్వరితగతి పూర్తి చేసి రాయలసీమను సశ్యామలం చేస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం హాస్యాస్పదం. గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు కేటాయించి శ్రీశైలం ప్రాజెక్ట్‌లో మిగులు జలాలను మళ్లిస్తే రాయలసీమకు ప్రతిఫలం ఉంటుంది. హంద్రీనీవా గొప్ప ప్రాజెక్టుగా ఉన్నా ఎకరాకు కూడా నీటిని వినియోగించని దుస్థితి ఉంది. సాగునీరు, వ్యవసాయంపై పాలకులు దృష్టి సారిస్తేనే జిల్లా అభివృద్ధి సాధ్యం అవుతుంది.

ఎస్ఎం.బాషా, సాగునీటి సాధన సమితి అధ్యక్షులు.

ప్రజా ఆధారిత రంగాలు అభివృద్ధి చేయాలి



ప్రజలు ఎక్కువ అధారపడే రంగాలను అభివృద్ధి చేయకుండా ఎలాంటి అభివృద్ధీ సాధ్యం కాదు. అది పాలకులకు తెలిసినా అటువైపు దృష్టి సారించరు. సాగుకు యోగ్యమైన 40 శాతం భూమికి నీరు అందిస్తే వ్యవసాయం వృద్ధి చెందుతుంది. పంటలకు గిట్టుబాటు ధర కల్పించే అంశంపై పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. ఏడాదికేడాది రైతుల ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి. బనకచర్లకు వేల కోట్లు ఖర్చు పెట్టి నీరు అందిస్తామంటున్న పాలకులు తొలుత హంద్రినీవా కాలువలు వెడల్పు చేస్తే జిల్లాకు మేలు జరుగుతుంది. ప్రత్యేక హోదా లేకుండా పరిశ్రమలు రావడం అసాధ్యం.

కెవి.రమణ,
అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు.

తర'గతి' మారాలి



దేశాభివృద్ధి తరగతి గదుల్లోనే నిర్ణయించ బడుతుందని డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు. అయితే నేటి పాలకులు తరగతి గదుల గతిని మార్చే తీరిక లేక పరిపాలన సాగిస్తున్నారు. రాజకీయ పార్టీలకు విద్యా వ్యవస్థ పట్టని అంశంగా తయారైంది. నాణ్యమైన విద్య ప్రభుత్వ విద్యా రంగంలో అందిస్తే ప్రశ్నించే తత్వం పెరుగుతుందనే భావనతో ప్రభుత్వాలు కుట్రతో విద్యను నిర్వీర్యం చేస్తునాన్రు. ప్రయివేటు బడులు పుట్టుకొస్తుండటంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. విశ్వ విద్యాలయాల్లో బోధించే ప్రొఫెసర్ల నియామకాలు లేవు. పరిశోధన విద్యార్థులకు ప్రోత్సాహం కరువైంది. ప్రభుత్వ విద్యపై పట్ల ప్రభుత్వాల ఉదాసీన వైఖరి వీడి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలి.

చంద్రశేఖర్, మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్.

హెచ్చుమీరిన అవినీతి



కంప్యూటర్ డాక్టర్‌రేట్‌లు వచ్చి అసలైన డాక్టరేట్‌లకు విలువ లేకుండా పోయింది. రూ.3 లక్షలు ఇస్తే డాక్టరేట్ వచ్చే దౌర్భాగ్య రోజులు రావడం సిగ్గుచేటు. సమాజంలో విద్యా, వైద్యం, మద్యం రంగాలను పాలకులు లాభసాటిగా మార్చుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవు. ప్రయివేటు రంగంలో శ్రమ దోపిడీ జరుగుతోంది. న్యాయమైన పని చేయించు కునేందుకు కూడా లంచం ఇవ్వాల్సిన పరిస్థితులను పాలకులు, ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. నేటి పాలకులు విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తూ సమస్యల్లో ప్రజలను నెట్టివేస్తున్నారు. ప్రశ్నించే వారికి కులాన్ని అంటగట్టి విమర్శలకు దిగుతున్నారు. అభివృద్ధి కోసం ప్రజలందరూ ఐక్యంగా గొంతెత్తాల్సిన అవసరం ఉంది.

తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి,
మానవతా రక్తదాతల సంస్థ వ్యవస్థాపకులు.

కాలువలు ఏర్పాటు చేయాలి



దశాబ్దాలుగా అనంతపురం జిల్లా కరువుకు గురై వ్యవసాయ రంగం కూదేలైంది. ఉన్న సాగు వనరులు వినియోగించుకునేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో విఫలం చెందాయి. హంద్రీనీవా ప్రాజెక్టు ప్రధానంగా ఉన్నా కాలువలు లైనింగ్ చేయని దుస్థితి నెలకొంది. హెచ్ఎల్‌సి ఆయకట్టు నీరు వచ్చినా వినియోగించలేని పరిస్థితి ఉంది. ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వస్తున్న నీటిని సక్రమంగా వినియోగించేలా కాలువలు నిర్మించాలి. అత్యధిక మంది వ్యవసాయ రంగంపైన ఆధారపడి జీవిస్తున్నారు. వారందరికీ ఉపాధి కల్పించడం కంటే గొప్ప అభివృద్ధి మరొకటి ఉండదు. ఆ దిశగా పాలకులు చర్యలు తీసుకోవాలి. వాటితో పాటి సహజ వనరులు లభించే ప్రాంతంలో వాటి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పాలకులు హామీలతో సరి పెట్టకుండా ఆచరణలో చేసి చూపించి ప్రజల ఆదరణ పొందాలి.

శివారెడ్డి,
పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి.

కరువులో ప్రథమ స్థానమే..!



ఉమ్మడి అనంతపురం జిల్లా నిత్యం కరువు కాటకాటకాలకు నిలయంగా మారింది. ఈ జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిఎస్‌టి రూపంలో పన్నులు చెల్లించడంలో ప్రథమ స్థానంలో ఉన్నా, అభివృద్ధిలో మాత్రం వెనుకంజలో ఉంటూ కరువులో అగ్రస్థానంలో ఉండడం గమనార్హం. జిల్లా ప్రజలు, వ్యాపారులు నిజాయితీగా పన్నులు చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ పన్నుల సొమ్మును ప్రజలకు ఉపయోగించడం లేదు. దీంతో అభివృద్ధి సామాన్యుల దరి చేయడం లేదు. ప్రభుత్వాలు పరిశ్రమలకు ప్రోత్సాహాలు అందించాలి. కోట్లాది మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి. వ్యవసాయం అభివృద్ధి చెందనంత వరకు జిల్లా అభివృద్ధి చెందలేదు.

రంగారెడ్డి, చాంబర్స్ ఆఫ్ కామర్స్ మెంబర్.

ఎపిఐఐసి భూముల్లో పరిశ్రమలు పెట్టాలి



ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎపిఐఐసికి సంబంధించిన భూములు విస్తారంగా ఉన్నాయి. హిందూపురం, గుత్తి తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటిలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించే చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలి. ఇండ్రస్టియల్ కారిడార్‌లు ఏర్పాటు చేస్తామంటున్న పాలకులకు ఈ భూములు కనిపించనట్లు ఉన్నాయి. ప్రజలు చైతన్యం వంతులై పరిశ్రమల స్థాపన కోసం ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. మహిళలు కష్టాన్ని నేస్తంగా భావించి జీవిస్తున్న వారు 65 శాతం మంది ఉన్నారు. వ్యవసాయ రంగమైన, పారిశ్రామిక రంగమైన ఏ రంగంలోనైనా మహిళలు శ్రమిస్తున్నారు. ఉమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

పద్మ నారాయణరెడ్డి,ఉమెన్స్ క్లబ్ కార్యదర్శి న్యాయవాది.

పాలకులు చిత్తశుద్ధితో పని చేయాలి

పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించి జిల్లా అవృద్ధికి తోడ్పాటు అందించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న పలువురు పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, వైద్యం, ఉపాధిపై దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి చేయకుండా హామీలతో కాలం వెల్లదీస్తే అనంత అభివృద్ధి ఎండమావిగానే ఉంటుందని అభిప్రాయ పడ్డారు. ప్రజాప్రతినిధులు రాజకీయాలు పక్కన బెట్టి జిల్లా అభివృద్ధికి పాటుబడాలి. ఈకార్యక్రమంలో మానవతా సలీమాలిక్, రచయిత రియాజుద్దీన్, రెడ్స్ వెంకటస్వామి, విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎజి.రాజమోహన్, ప్రజారోగ్య వేదిక శ్రీనివాసరావు, ప్రజాశక్తి సిబ్బంది, విలేకరులు పాల్గొన్నారు.

అనంతమైన సంపదకు

'అనంత నిధి'లో పెట్టుబడి.. సుఖసంతోషాల వారధి

అనంత రియాల్టీ అధినేత కట్టా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అనంతపురం

అనంత రియాల్టీ వారి 'అనంత నిధి'లో పెట్టిన పెట్టుబడి వారి సుఖసంతోషాలకు వారిధి అని అనంత రియాల్టీ సంస్థ అధినేత కట్టా సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకమే పెట్టుబడిగా అనంత రియాల్టీ సంస్థ అందరికీ అందుబాటు ధరల్లో ప్లాట్లు అందిస్తుంద న్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వర్గాల వారికి సొంత ఇంటి కల, ఆహ్లాదమైన జీవితాన్ని గడిపేందుకు ఫామ్ హౌస్‌లను అనంత రియాల్టీ అందుబాటులోకి తీసుకొచ్చింద న్నారు. సుదీర్ఘమైన రియల్ ఎస్టేట్ రంగంలో క్షేత్రస్థాయి అనుభవంతో అన్ని రకాల వస్తువులను సమకూరుస్తూ నమ్మకంతో ఆదాయాన్ని సమకూర్చే దిశలో తాము అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.

సాధారణ నేతన్న కుటుంబం నుంచి వచ్చిన తాము ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకునే మనస్తత్వంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. ధర్మవరానికి చెందిన చేనేత నాగరాజు కుమారుడిగా జిల్లాలోని ప్రజలకు నమ్మకంతో వారి కళలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ ప్లాట్లను అందించాలనే లక్ష్యంతో సంస్థను నెలకొల్పినట్లు తెలిపారు. ధర్మవరం, అనంతపురం ప్రాంతాల్లో విద్యాభ్యాసం ముగించుకుని హైదరాబాద్, బెంగళూరు, ఇతర దేశాల్లో సైతం సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యం సాధించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలు, యువతకు రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం ద్వారా నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. సంస్థ స్థాపించక ముందే సేవా దృక్పథంతో స్కిల్ డెవలప్మెంట్‌లో సుమారు 3వేల మందికి ఉపాధి కల్పన కల్పించడంలో తాము భాగస్వామ్యం అవడం సంతోషంగా ఉందన్నారు. ఆ సమయంలో అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, అప్పటి గవర్నర్ బిశ్వభూషణ్ లాంటి మహోన్నత వ్యక్తుల ప్రశంసలు అందుకోవడం జీవితంలో తాము వేసిన అడుగులు మార్గదర్శకంగా నిలిచాయ న్నారు. గ్రామీణ స్థాయి మహిళలు నేటి యువశక్తిని ఉపాధి రంగం వైపు నడిపించే ప్రక్రియలో తాము భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం సొంత వ్యాపారం ద్వారా ఉపాధి కల్పన, నమ్మకమైన ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు అనంత రియాల్టీ సంస్థ వారధిగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనేక ఒడిదుడుకులు ఉన్నా కూడా తాము సొంతంగా ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో కొనుగోలుదారులకు క్షేత్రస్థాయిలో నిబంధనలు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. మహోన్నతమైన సదుద్దేశంతో 2022 డిసెంబర్లో అనంత రియాల్టీ సంస్థను నెలకొల్పి ఇప్పటివరకు 5 ప్రాజెక్టులను విజయవంతంగా ప్రజల ఆదరణతో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అనంతపురం నగరానికి అతి సమీపంలో అనంత నిధి సువిశాలమైన 16 ఎకరాల్లో అద్భుతమైన రిసార్టును తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నట్లు చెప్పారు. 10 ఎకరాల్లో ఆహ్లాదకరమైన వాతావ రణంలో 10 సెంట్ల ప్లాట్లను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టులో స్విమ్మింగ్ పూల్, ఫంక్షన్ హాల్, పార్క్, వాటర్ , ఎలక్ట్రిసిటీ, 33 అడుగుల రోడ్లు, కాటేజెస్, వంటి సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇదివరకు లేని రిసార్ట్ కల్చర్‌ను, అనుభూతులను అనంత ప్రజానీకానికి అతి తక్కువ సమయంలో పరిచయం చేయనున్నట్లు చెప్పారు. 5 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న రిసార్ట్ అద్భుతమైన హంగులతో ప్రకతి ప్రసాదంగా ప్రజల మన్ననలు పొందే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 10 సెంట్ల స్థలం ఎవరూ ఇవ్వని విధంగా కనీవినిఎరుగని రీతిలో రూ. 20 లక్షలకే సొంతం చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు అనంతపురం నగరంలోని జీసస్ నగర్‌లో ఉన్న మోర్ బిల్డింగ్‌లో 5వ అంతస్తులోని తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.









అప్పటి గవర్నర్ బిశ్వభూషణ్‌తో కట్టా సుబ్రహ్మణ్యం

ఖనిజ సంపదల నిలయం 'అనంత'..!

అనంతపురం జల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జు ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.



వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి



విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహాళ్ మండ లంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్ధాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.

ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహాళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జు ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

విజయం సాధించే వరకూ విశ్రమించొద్దు

'శ్రీధర్స్ సిసిఇ' సక్సెస్ మీట్‌లో ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం

యువత విజయం సాధించే దిశలో ప్రయత్నాలను ఆపకుండా కృషి చేస్తే విజయం దరి చేరుతుందని ఎస్పీ జగదీష్ పిలుపునిచ్చారు. ఇటీవల నగరంలోని లలిత కళాపరిషత్‌లో శ్రీధర్స్ సిసిఇ సంస్థ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ విజయం సాధించాలంటే సులువైన విషయం కాదన్నారు. అందుకు నిరంతర కృషి, పట్టుదల, తపన అవసరం అన్నారు. ఇందుకు తానే ఓ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. సాధారణ కుటుంబం నుంచి ఎస్పీ స్థాయి అధికారిగా అనేక కష్టాలను అధిగమించి వచ్చానన్నారు. నేటి యువత ప్రలోభాలకు లొంగకుండా ఉపాధి సాధన దిశగా సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో 30 ఏళ్లుగా వేలాది మందిని ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్న శ్రీధర్స్ సిసిఇ సంస్థ యాజమాన్యం, డైరెక్టర్లు శేషు కుమార్, అరవింద్‌బాబును అభినందించారు. శ్రీధర్స్ సంస్థ ఫౌండర్ శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తమ సంస్థ వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పొందేలా కృషి చేసిందన్నారు. తమపై నమ్మకం ఉంచి శిక్షణ కోసం పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం శ్రీధర్స్ సిసిఇ సంస్థ డైరెక్టర్లు శేషుకుమార్, అరవింద్‌బాబు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అనంతపురంలో ఏటా వందలాది మంది అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగులుగా తయారు చేయడం తమకు దక్కిన అవకాశమన్నారు. తల్లిదండ్రుల కళ్లల్లోని ఆనంద బాష్పాలు తమకు మరింత బాధ్యతను పెంచుతున్నాయన్నారు. అనంతరం శ్రీధర్స్ సిసిఇ సంస్థ ద్వారా శిక్షణ పొంది ప్రభుత్వ బ్యాంకులతో పాటు పలు సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఎస్పీ సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీధర్స్ సిసిఇ సంస్థ వ్యవస్థాపకులు సీతారామిరెడ్డి, హైదరాబాద్ డైరెక్టర్ సుధీర్ చక్రవర్తి, ఒంగోలు డైరెక్టర్ రాజేంద్ర, రాజమండ్రి డైరెక్టర్ రాము, అనంతపురం శ్రీధర్స్ సిసిఇ సంస్థ సిబ్బంది శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీధర్స్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది ఉద్యోగం సాధించిన వారిని సన్మానిస్తున్న ఎస్పీ జగదీష్


ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Global Group of Institutions
The GLOBAL
SCHOOL | JUNIOR COLLEGE (GIRLS)
Opp:TV Tower, Near SJR Functional, S.K.University, ANANTHAPURAMU
Contact: 9247134363, 9440823082, 8555826272, 7013546403
మా కళాశాల ప్రత్యేకతలు:
2024-2025 NEET ఫలితాల్లో 5 సీట్లు
2024-2025 JEE MAINS ఫలితాల్లో 11 సీట్లు
2024-2025 AP EAPCET ఫలితాల్లో 5000 ర్యాంకులోపు 20 మంది విద్యార్థినులు
NEET LONGTERM COACHING తరగతులు ప్రారంభం
A/C CAMPUS ONLY FOR GIRLS
DIGITAL CLASS ROOMS
COMPUTER LAB
పట్టణ నలుమూలల నుండి బస్సు సౌకర్యం
6 ఎకరాల సువిశాలమైన క్యాంపస్
30 సంవత్సరములు అనుభవం కలిగిన అధ్యపక బృందం
తరగతి గదిలో పరిమితి విద్యార్థులు
ఇంటర్మీడియట్ MPC విభాగంలో 980 పైన 15 మంది, 460 పైన 26 మంది
ఇంటర్మీడియట్ BiPC విభాగంలో 980 పైన 6 మంది, 430 పైన 7 మంది
హాస్టల్ వసతి కలు. Heat Water, Mineral Water, CC Camera సౌకర్యం కలదు.
NEET 5
JUNIOR BIPC STUDENTS
JUNIOR MPC STUDENTS
అన్ని వర్గాల ప్రజల అభిరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు,
అభిమానులు, సిబ్బందికి శుభాకాంక్షలు.


ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
DELHI
PUBLIC
SCHOOL
ANANTAPUR
(Under the aegis of Delhi Public School Society, New Delhi)
అన్ని వర్గాల ప్రజల
అభిరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
"ప్రజాశక్తి" దిన పత్రికకు,
అభిమానులు, సిబ్బందికి
శుభాకాంక్షలు.
Mob : 83415 05503, 94910 90896, Email : dpsatp@gmail.com


Edify
WORLD SCHOOL
THINK BEYOND
ANANTAPUR
EDIFY
WORLD SCHOOL
అన్ని వర్గాల ప్రజల అభిరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు,
అభిమానులు, సిబ్బందికి శుభాకాంక్షలు.
IK1 (NURSERY) - GRADE 9
International Kindergarten (IK)
CBSE | CAMBRIDGE
Managed By: Balaram Naidu Educational Society
(AC Campus)
Now in Anantapur
A Humongous 6 Acres Green Campus
Edify Schools @ Tirupati, Kurnool & Now in Anantapur
42+ Cities
90 K12/Pre-Schools
12000 Educators
36000+ Students
1080 Students and School Awards
+91 9123 02 9123 / 9123 75 9123
www.edifyworldschoolanantapur.com
info@edifyworldschoolanantapur.com
City Office Address: Ajith Palace, Beside Dhanvi Honda Service Centre, Near Tadipatri Biryani, Ramnagar, Anantapur-515004
School Address: NH.44, Bangalore - Hyderabad Highway, Vadiyampeta, Anantapur, AP - 515731

అనంతపురం అర్బన్
"ఎమ్మెల్యే దగ్గుపాటి" జన్మదినోత్సవ
మరియు
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం
అనంతపురం జిల్లా ఆదివారం 10-08-2025 8 పేజీలు

'అనంత' అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



"జిల్లా కేంద్రం అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పతంలో తీసుకెళ్లడమే లక్ష్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తున్నాం. అన్ని రంగాల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాం. ప్రజలు, అధికారుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. గత పాలకులు అభివృద్ధిని ప్రకటనలకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనంతపురం అర్బన్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం". అని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధిపై ఆయన వివరించారు.

మిగతా 6లో







తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 80 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 45 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం



ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.



ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

అనంత ప్రజాశక్తి ఎడిషన్‌కు 8 ఏళ్లు



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.



ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



ప్రజాశక్తి అనంతపురం ఎడిషన్ కార్యాలయం నుంచి ముద్రణ అయిన మొదటి సంచికను ఆవిష్కరిస్తున్న కాలవ శ్రీనివాసులు, చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

అభివృద్ధి చుట్టూ మాటల యుద్ధం..!

కార్పొరేషన్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల పరస్పర విరుద్ధ ప్రకటనలు

రూ.కోట్లలో టెండర్లు అయినా ప్రారంభం కాని పనులు

బిల్లుల ప్రాసెసింగ్‌లో ఆలస్యం చేతికందని బిల్లులు

ప్రారంభంకాని అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు తమ హయాంలో వందల కోట్లలో జరిగాయని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పరస్పరం గొప్పగా చెప్పుకుంటున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు కోట్ల రూపాయల్లోనే జరిగాయి. అయితే అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నగరంలో అభివద్ధి పడకేసిందని ప్రతిపక్ష వైసిపి చెబుతుండగా ఏడాది కాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని అధికారపక్షం నాయకులు చెబుతున్నారు. పనుల నిర్వహణకు టెండర్లు దక్కించుకుని అభివద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు మాత్రం బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని పలుమార్లు కాంట్రాక్టర్లు వివిధ రూపాల్లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా బిల్లుల ప్రాసెసింగ్ మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్నట్టు తయారైంది. కార్పొరేషన్ పరిధిలో ఏడాదిన్నర కాలంగా చేసిన పనులకు బిల్లులు చెల్లింపు జరగకపోవడంతో కాంట్రాక్టర్లు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బిల్లుల ప్రాసెసింగ్ వేగం పుంజుకుని, బిల్లులు చేతికందేవరకు అభివృద్ధి పనులు చేపట్టరాదని కాంట్రాక్టర్లు నిశ్చయించుకున్నారు. దీనికి తోడు టెండర్లలో పనులు దక్కిన కాంట్రాక్టర్లపై కార్పొరేటర్లు ఒత్తిడి చేస్తుంటే బిల్లులు రాలేదని వారు ఆర్థిక సహాయం చేస్తే పనులు చేస్తామని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతున్న సంఘటనలూ వెలుగు చూస్తున్నాయి.



నగరంలో అభివృద్ధి విషయంపై కార్పొరేషన్ పాలకవర్గం, అర్బన్ ఎమ్మెల్యే నడుమ 15 రోజులకు ఒకసారి పరస్పరం విమర్శలు, సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. రూ.23 కోట్ల రూపాయల బయో మైనింగ్ టెండర్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయిన అంశం విమర్శల కేంద్ర బిందువుగా మారింది. ఏకంగా స్థానిక ప్రజాప్రతినిధి విజిలెన్స్ దర్యాప్తు జరిపి రూ.23 కోట్ల బయో మైనింగ్ పనుల్లో అవినీతిని నిగ్గు తేల్చాలని ఫిర్యాదు చేశారు. వాటి స్థానంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పేరిట రూ.12 కోట్ల రూపాయల బయోమైనింగ్ పనుల టెండర్లు ఇటీవల మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యర్థ పదార్థాలను బయోమైనింగ్ చేసిన తర్వాత వాటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఆవరణలో డంపింగ్ చేయటం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. పబ్లిక్ హెల్త్ పర్యవేక్షణలో సాగుతున్న రూ.12 కోట్ల బయోమైనింగ్ పనులు వాటి వ్యర్థాలను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తరలించటం వలన అటు హెచ్ఎల్సీ కెనాల్ వాటర్‌తో పాటు ఇటు ఎస్-ఎస్ ట్యాంకు ద్వారా పాతూరు ప్రాంతాలకు నీటి సరఫరా వనరులు కలుషితం అవుతాయన్న అంశాన్ని పబ్లిక్ హెల్త్ అధికారులు విస్మరించటం విమర్శలకు తావిస్తోంది. స్వయంగా పాలకవర్గం నేత స్థానిక కార్పొరేటర్లు ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించి జిగ్మా కంపెనీ నిర్వాకాన్ని పబ్లిక్ హెల్త్ అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపారు. స్వయంగా పబ్లిక్ హెల్త్ పర్యవేక్షణలోనే అటు పీఎబీఆర్ తాగునీటి పథకం ఇటు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు కూడా జరిగాయి. తాగునీటి పథకం స్కీంలో పాతూరును విస్మరించి పనులు చేపట్టిన ఘనత పబ్లిక్ హెల్త్ అధికారులు తాగునీటి పథకం ప్రారంభమైన తర్వాత గాని పాతూరును స్కీం పరిధిలో లేకపోవడం గుర్తించి తర్వాత వివిధ రూపాలలో ఈఎల్ఎస్ఆర్ ట్యాంకులకు పైపులైన్ అనుసంధానం చేసి ఎస్ఎస్ ట్యాంకు ద్వారా పాతూరుకు తాగునీటి సరఫరా చేశారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఎస్ఎస్ ట్యాంకును డంపింగ్ యార్డ్‌లో బయో మైనింగ్ జరిగిన వ్యర్థాలను ఎస్ఎస్ ట్యాంకు ఆవరణకు తరలించటంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. నగరంలోని వంద మెట్రిక్ టన్నుల చెత్తాచెదారాలే కాకుండా శివారు పంచాయతీలైన రుద్రంపేట రాజీవ్ కాలనీ నారాయణపురం చెత్తాచెదారాలను అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కంపోస్ట్ యార్డుకు తరలింపు జరుగుతున్న వాటిని నిరోధించే నాథుడు కనపడటం లేదు. దీంతో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కంపోస్ట్ యార్డుకు శివారు పంచాయతీల చెత్త చెదారాలు చేరి కొండగుట్టలుగా మారుతున్నాయి. వాటిని నిరోధించే దిశగా పాలకులు అడుగులు వేయకపోవడం శోచనీయం అని నగర ప్రజలు పేర్కొంటున్నారు.

ఆరున్నర సంవత్సరాల కాలంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని అధికార ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రకటనలు పరిశీలించిన వారికి ఎవరికైనా నగరంలోని ప్రధాన రహదారులను చూస్తే చాలు వాటి డొల్లతనం బహిర్గతమవుతుందని నగర ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో గుంతల మయంగా మారి ప్రమాదహేతువులుగా మారుతున్నాయి. నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ట్రాఫిక్ సుభాష్ రోడ్‌లో ట్రాఫిక్ వ్యవస్థను పరిశీలిస్తే రాంగ్ రూట్లో వాహనాలు వెళ్లక తప్పని పరిస్థితి కల్పించినట్లైంది. కమలానగర్‌లోకి వెళ్లాలంటే రాంగ్‌రూట్లో వస్తే కానీ వెళ్లే వెళ్లేందుకు వీలు లేకుండా ట్రాఫిక్ వ్యవస్థను సుభాష్ రోడ్‌లో కల్పించారు. నగరంలోని పారిశుధ్య పనులు చేపట్టే కార్మికులపై అధిక పని భారం పడుతోంది. 600 మందికి పైగా ఉండాల్సింది చోట 400 మందితోనే పనులు చేయిస్తూ పనిభారం మోపుతున్నారని కార్మిక సంఘాలు వాపోతున్నాయి. ఇంజినీరింగ్ కార్మికులు 60 సంవత్సరాల వయసు దాటిన తరువాత వారిని ఉద్యోగ విరమణ చేయించి పంపుతున్నారే కానీ వారి స్థానంలో మరెవరికి ఉద్యోగ అవకాశం కల్పించకపోవడంతో మరికొన్ని సంవత్సరాలకు ఇంజినీరింగ్ కార్మిక వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని ఇంజినీరింగ్ కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండు రోజుల క్రితం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు మంజూరై చేతికొచ్చే వరకు కొత్త పనులు చేపట్టమని, టెండర్లలో పాల్గొనమని నిర్ణయించుకుని కమిషనర్‌ను కలిసి ఈ విషయాన్ని తెలియజేశారు. బిల్లుల ప్రాసెసింగ్ నెలల తరబడి నత్త నడకన సాగుతుండటం కూడా నగరంలో అభివద్ధి పనులకు విఘాతంగా మారుతుంది. ఈ పరిస్థితుల్లో మార్పులు తీసుకువచ్చి త్వరితగతిన బిల్లులు ప్రాసెసింగ్ జరిగి సిఎఫ్ఎంఎస్ ద్వారా కాంట్రాక్టర్లకు బిల్లులు చేతికి వచ్చేవరకు నగరంలో అభివృద్ధి పనులు చేపట్టే విషయంలో తగ్గేదేలే అంటూ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన ఎరువులు, పురుగు మందుల నిలయం ఎన్ఆర్ ఫర్టిలైజర్స్

ప్రొప్రైటర్ బసిరెడ్డి గారి నాగభూషణ్ రెడ్డి



ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ షాపు


బసిరెడ్డిగారి నాగభూషణ రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

రైతులకు నాణ్యమైన ఎరువులు పురుగుమందులు అందించాలని లక్ష్యంతో ఎన్ఆర్ ఫర్టిలైజర్ సంస్థను 2023లో ప్రారంభించినట్లు ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ అధినేత బసిరెడ్డి గారి నాగభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ప్రజాశక్తితో పలు విషయాలు పంచుకున్నారు. 'తమ స్వగ్రామం కనగానపల్లి మండలం కుర్లపల్లి. 20 ఏళ్ల క్రితం అనంతపురం నగరంలో సిమెంట్ బ్రిక్స్ ఇండస్ట్రీని స్థాపించి ఇక్కడికి వచ్చాం. అందులో అనేక మందికి ఉపాధి కల్పించాం. తమ ప్రాంత రైతులు ఎరువులు, పురుగుమందులు విత్తనాల కోసం అనంతపురం వచ్చిన సందర్భంలో తామేందుకు ఆ రంగంలోకి వెళ్లకూడదని ఆలోచించాం. అందులో భాగంగానే అనంతపురం కేంద్రంగా రైతుల కోసం ఎన్ఆర్ ఫర్టిలైజర్ సంస్థ స్థాపించాం. కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్న ఐరన్ మార్ట్ సమీపంలో ఎన్ఆర్ ఫర్టిలైజర్ సంస్థను ఏర్పాటు చేశాం. తమ సంస్థ ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు విత్తనాలు అందించ వచ్చని లక్ష్యంతోనే 2023లో షాపును ప్రారంభించాం. తమ ప్రాంతంలో ఎక్కువగా టమోటా, దానిమ్మ, ద్రాక్ష పంటలు సాగవుతాయి. ఎక్కువ మోతాదులో పురుగు మందులు వాడే పరిస్థితి ఉంది. రైతులకు నాణ్యమైన, నమ్మకమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించేందుకు ప్రముఖ సంస్థలైన బేయర్, కృషి టెక్, బిఎఎస్ఎఫ్, క్రిస్టల్, సింజంట, యుపిఎల్, బయో స్రీట్, ఐఎఎల్ లాంటి సంస్థలతో ఆధీకృత డీలర్షిప్ తీసుకుని తాము తమ ప్రాంత రైతులకే కాకుండా జిల్లా రైతులకు అందించి రైతుల పురోభివద్ధికి తోడ్పాటును అందిస్తున్నాం. అన్ని రకాల ఎరువులను ఎన్ఆర్ ఫర్టిలైజర్లో అందు బాటులో ఉంచాం. తన కుమారుడు బసిరెడ్డిగారి వాసుదేవ రెడ్డి తనకు వ్యాపారంలో సహాయ సహకారాలు అందిస్తూనే రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమైన సలహాలు సూచనలు ఇస్తున్నారు. తద్వారా తమ ఎన్నార్ ఫర్టిలైజర్ సంస్థపై నమ్మకం ఏర్పడింది' అనిబసిరెడ్డి గారి నాగభూషణ్ రెడ్డి తెలియజేశారు.

అన్నదాతల ఆపద్బాంధవుడు 'శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్'

ప్రజాశక్తి -అనంతపురం


కరణం హనుమంతయ్య

అనంత అన్నదాతలకు శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్ ఆపద్బాంధవుడుగా నిలుస్తోంది. సంగమేశ్ నగర్లోని శ్రీచైతన్య ఫెర్టిలైజర్స్ చుట్టుపక్కల గ్రామాల రైతులకు అవసరమైన ఎరువులను అందిస్తూ వారి పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తోంది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్ ప్రొప్రయిటర్ కరణం హనుమంతయ్య ప్రజాశక్తితో మాట్లాడుతూ కందుకూరు, మన్నీల, బుక్కరాయసముద్రం, నార్పల, రాప్తాడు, శింగనమల, గార్లదిన్నె, కూడేరు తదితర ప్రాంతాల నుంచి రైతులు ఎక్కువగా తమ సలహాలు తీసుకుని అందుకు సరిపడా ఫెస్టిసిడ్స్ తీసుకెళ్తుంటారన్నారు. సీజనల్గా వేసే మొక్కజొన్న, టమోటా, పంటలతో పాటు చినీ, దానిమ్మ, బొప్పాయి, హార్టికల్చర్ పంటలకు ఫెస్టిసైడ్స్ తీసుకెళ్తారన్నారు. ఏ తెగుళ్లకు ఎంత మొత్తం మందు పిచికారీ చేయాలనే విషయాలను పూర్తిగా వివరించి పంపిస్తామన్నారు. అందుబాటు ధరలకు ఫెస్టిసైడ్స్ విక్రయాలు చేస్తామన్నారు. రైతుల నమ్మకమే తమ అభివృద్ధికి సోపానంగా నిలుస్తోందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రైతులకు మరింత సేవలు ఆందజేస్తామన్నారు. మారుతున్న కాలానుగుణంగా మార్కెట్లో ఎప్పటికపుడు అధునాతన పద్ధతుల్లో పంటలకు మందులు పిచికారి చేసుకునేలా సేవలు అందిస్తామని తెలియజేశారు.

సొంత నిధులతో కల్వర్టుల నిర్మాణం

ప్రజాశక్తి-అనంతపురం


ఓంకార్రెడ్డి

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో 42వ డివిజన్ టిడిపి నాయకుడు ఓంకా రెడ్డి తన సొంత నిధులతో 42వ డివిజన్ (టివిఎస్ షోరూమ్ వెనుక భాగం) నందు రెండు కల్వర్టులను నిర్మించారు. గత కొంతకాలంగా ఈ కల్వర్టులు శిథిలావస్థకు చేరుకోవడంతో డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, వయోవృద్ధులు రోడ్డు దాటడానికి కూడా అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయం గమనించిన టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి తన సొంత నిధులు రూ.60 వేలతో పాత కల్వర్టుల స్థానంలో నూతనంగా రెండు కల్వర్టులను నిర్మించారు. ఈ సందర్భంగా ఓంకార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి స్ఫూర్తితో తాను కల్వర్టుల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ బోయ రాము, బ జా త్ ఇ న్ చ.ా ం ్ జ ల ం రామాంజనేయులు, బోయ శ్రీనివాసులు, మెడికల్ బాబా, డిఎం.బాషా, చంద్రమౌళి నాయుడు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జు ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖనిజ సంపదల నిలయం 'అనంత'..!

బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.

వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి

విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.

ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహాళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జు ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

సాంకేతిక విద్యానిలయం.. అనంత జెఎన్‌టియు..!

పరిశోధనల్లో టాప్ - దేశ, విదేశాల్లో విద్యార్థులు

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్‌కు 78ఏళ్ల మహోన్నత చరిత్ర ఉంది. రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన ఎందరో విద్యార్థులు వివిధ ప్రభుత్వ శాఖలు, పెద్దపెద్ద కంపెనీలు, విదేశాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కొందరు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. 1946లో మద్రాసు గిండీ ప్రాంగణంలో ప్రారంభించిన ఈ కళాశాల 1948లో అనంతపురం నగరానికి మార్చారు. అప్పటి వరకూ మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించడంతో 1972 అనుబంధంగా వరకూ కొనసాగింది. తర్వాత 1972లో హైదరాబాద్ కేంద్రంగా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పడగా దాని అనుబంధ కళాశాలగా మారింది. యుజిసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఈ కళాశాల ఎందరో నిపుణులను, మేథావులను దేశానికి అందించి, సాంకేతిక విద్యారంగంలో రాష్ట్రంలో తనదైన విశిష్ట స్థానాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం రాయలసీమలోనే సాంకేతిక విద్యకు కేంద్రంగా విలసిల్లుతోంది.

ప్రజాశక్తి-అనంతపురం



స్వయం ప్రతిపత్తి కలిగిన అనంత జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఆరు ఇంజినీరింగ్ విభాగాల్లో బీటెక్ కోర్సులను అందిస్తోంది. సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఈసీఈ, కంప్యుటర్ సైన్స్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ వంటి ఎన్‌బిఎ, న్యాక్ అక్రిడిటేషన్ కలిగిన కోర్సులు కొనసాగుతున్నాయి. వీటితోపాటు వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో ఎంసిఎతో కలిపి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కూడా నడుస్తున్నాయి. ఈ ఇంజినీరింగ్ కోర్సులన్నీ నూతన విద్యావిధానం (2020) సూచనల మేరకు విద్యార్థుల్లో నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా బీటెక్‌లో మైనర్ డిగ్రీ, ఆనర్స్ డిగ్రీల ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగవుతున్నాయి. మారుతున్న విద్యావిధానాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో ఆన్‌లైన్ విద్యను ప్రోత్సహించడం కోసం ఎంఒఒసిఎస్ (Massive Open Online Course) కూడా చేర్చారు. విద్యార్థులకు సమాజనం పట్ల బాధ్యతను పెంపొందించడానికి, సాంఘిక సమస్యల పట్ల అవగాహన కల్పించే విద్యలో భాగంగా ఎస్ఆర్‌పి (Society Relevant Project), సిడిపి (కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్)ను తప్పనిసరి అంశాలుగా రూపొందించారు. అదేవిధంగా విద్యార్థులు తమ విద్యార్జన కాలంలోనే ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ఇంటర్న్ షిప్ (వివిధ సంస్థల్లో రెండు నెలలు పనిచేయడం) తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. బెక్లింగ్ విశ్వవిద్యాలయం, స్వీడన్‌తో కళాశాల చేసుకున్న ఒప్పందం కారణంగా ఆయా ప్రత్యేకమైన బీటెక్ కోర్సులో (మూడు బ్రాంచీల్లో) చేరిన విద్యార్థులు మూడు సంవత్సరాలు ఈ కళాశాలలో, నాలుగో సంవత్సరం స్వీడన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించి ఒకే సారి రెండు డిగ్రీలు పొందే అవకాశం ఉంది. విద్యార్థులు కావాలంటే మరో ఏడాదిపాటు స్వీడన్‌లోనే చదివి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా కూడా పొందవచ్చు. వివిధ విభాగాల్లో అనేక మంది పరిశోధక విద్యార్థులు తమ పిహెచ్‌డి పట్టా కోసం పరిశోధనలు చేస్తున్నారు. ఇంటర్నేషనల్ కొలపరేషన్ ప్రోగ్రాం కింద బిటెక్, బిఎస్, ఎంఎస్ అభ్యసించే అవకాశం అనంతపురం జెఎన్‌టియు కల్పిస్తోంది.

ఉద్యోగావకాశాలు

ప్రతి సంవత్సరం వివిధ సంస్థలు ప్రాంగణ నియామకాల కోసం ఈ కళాశాలకు వస్తుంటారు. పేరొందిన వివిధ అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడి విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించడమే ఇందుకు కారణం. ప్రతి ఏడాది దాదాపు 500 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఎంతోమంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లడం సర్వసాధారణం.

హాస్టళ్ల సౌకర్యం

కళాశాలలో చదివే విద్యార్థుల కోసం నాలుగు, విద్యార్థినుల కోసం రెండు వసతి గృహాలు ఉన్నాయి. ఇవి విద్యార్థుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తుంటారు. ఈ హాస్టళ్లలో 1500 మంది విద్యార్థులు ఉంటారు. ఇందుకు ప్రతి విద్యార్థి రూ.2,500 నుంచి రూ.30వేల వరకూ చెల్లించాలి.

అధ్యాపక బృందం

కళాశాలలోని ప్రతి విభాగంలో అత్యధిక శాతం అధ్యాపకులు పిహెచ్‌డి పట్టాలు పొందిన వారే. వీరిలో అనేకమంది రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, జాతీయ పురస్కారాలు పొందిన వారూ ఉన్నారు. అంతేగాకుండా ఉన్నత స్థాయి ప్రభుత్వ కమిటీల్లో నిపుణులుగా వ్యవహరించిన వారు, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ పరిశోధనా పత్రాలను ప్రచురించిన వారు ఉన్నారు. ఉదాహరణకు ప్రస్తుతం కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ (ఎంఒఆర్‌టిహెచ్) సహకారంతో రూ.1.70కోట్ల ప్రాజెక్ట్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో చేపట్టారు. రహదారుల నిర్మాణంలో రబ్బరును వినియోగించి నాణ్యతను పెంపొందించి, ఖర్చు తగ్గించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.

ఇతర వసతులు

విద్యార్థులు శారీరక, మానసిక వికాసం కోసం క్రీడలను ప్రోత్సహించడం కోసం విశాలమైన ఆట స్థలం, అధునాతనమైన జిమ్, యోగా సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రాథమిక వైద్యం అందించే డిస్పెన్సరీ కూడా కళాశాల ప్రాంగణంలోనే ఉంది. విద్యార్థులలో దాగి ఉన్న కళలు, నైపుణ్యాలను పెంపొందించడానికి స్టూడెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. వివిధ కార్యక్రమాలు నిర్వహించడం కోసం కళాశాలలో ఆధునికమైన ఏసీ ఆడిటోరియం అందుబాటులో ఉంది. కళాశాల ప్రాంగణంలో 1 జీబీ వేగంతో ఇంటర్నెట్ సదుపాయం, అధునాతనమైన గ్రంథాలయం కూడా ఉంది.

విద్య, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత



అనంత పురం జెఎన్‌టియూ పరిధి లోని ప్రతి ఇంజినీరింగ్ కళాశా లల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తు న్నాం. రంగాల్లో రాణించే విధంగా పాఠ్యాంశాలలో, బోధనలో సమూల మార్పులు తీసుకొచ్చాం. ఇందుకు అనుగుణంగా ఉపాధి కల్పనకు మల్టీనేషనల్ కంపెనీలతో ఎప్పటికప్పుడు చర్చించి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేస్తున్నాం. విద్యార్థులే సొంతంగా స్వశక్తితో పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తాం. ఇప్పటికే జెఎన్‌టియూ కళాశాలకు అన్ని బ్రాంచిలకు ఎన్‌బిఎ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) సాధించాం. న్యాక్ ఎగ్రేడ్ సాధించాం.

ఆచార్య సుదర్శనరావు,
ఉపకులపతి, జెఎన్‌టియూఎ.

డ్యుయల్ డిగ్రీ విధానాన్ని అమలు చేస్తున్నాం



అనంతపురం జెఎన్‌టియూ పరిధిలో విద్యను అభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం బ్లికింగ్ యూనివర్సిటీ, అనంతపురం జెఎన్‌టియు డ్యుయల్ డిగ్రీ విధానం (విదేశీ విద్య)ను అమలు చేస్తున్నాం. ఇందులో 25 సీట్లు ఉంటాయి.

సంక్రాంతి కృష్ణయ్య
రిజిస్ట్రార్, జెఎన్‌టియూఎ

క్రమశిక్షణ, సమయపాలనకు కృషి



అనంతపురం జెఎన్‌టియూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు క్లాస్ అవర్స్‌లో తప్పనిసరిగా తరగతి గదిలోనే ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. అందుకు అనుగుణంగా రోజువారీ పరిశీలన ఉంటుంది. కళాశాల పరిపాలనలో కూడా విద్యాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు యూనివర్సిటీ యంత్రాంగం సహకారం కూడా లభిస్తుంది.

పి.చెన్నారెడ్డి, ప్రిన్సిపల్, జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల.

'అనంత' అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

అనంతపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యేగా ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో ప్రజశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు.

ప్రశ్న : ఏడాది పాలనలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు ?

ఎమ్మెల్యే : ఏడాది కాలంలో అనంతపురం నగరంలో రూ.122 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టాం. నగరానికి ప్రధాన సమస్యగానున్న డంపింగ్‌యార్డు మార్పునకు శ్రీకారం చుట్టాం. అదే విధంగా ఇప్పటి వరకున్న వ్యర్థాలను బయో మైనింగ్ ద్వారా పునర్వినియోగంలోకి తీసుకొచ్చే పనిని చేపట్టాం. ఈ పనులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా ఇటీవలనే ప్రారంభించాం. త్వరలోనే ఇది పూర్తవుతుంది.

ప్రశ్న : డంపింగ్ యార్డు మార్పునకు గ్రామీణ ప్రాంతాల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది కదా .?

ఎమ్మెల్యే : డంపింగ్ యార్డు మార్పునకు సంబంధించి కొన్ని ప్రాంతాల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. అయితే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలుగని ప్రాంతాన్ని తరలించేందుకు వీలుగా పరిశీలిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పుడున్న ప్రాంతం నుంచి తరలింపు చేపట్టగలమని చెబుతున్నాను. ఇప్పుడున్న ప్రాంతం చుట్టూ నివాసాలు రావడంతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. అందుకే మార్పు చేస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ఉండే ప్రాంతానికే తరలిస్తాం.

ప్రశ్న: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నగరానికి తీసుకొచ్చే అంశం ఎంత వరకొచ్చింది ?

ఎమ్మెల్యే : అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సాధించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటితో సాధ్యమవ్వాల్సిన ప్రాజెక్టు ఇది. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపియున్నాం. వచ్చే ఐదేళ్లలోపు మాత్రం ఖచ్చితంగా సాధించేందుకు కృషి చేస్తాను.

ప్రశ్న : నియోజకవర్గం పరిధిలోనున్న పంచాయతీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎమ్మెల్యే : పంచాయతీ పరిధిలో నీటి సమస్య ఉంది. జల్ జీవన్ మిషన్ ద్వారా పిఎబిఆర్ పైపులైన్ ద్వారా నీళ్లు ఇచ్చే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. సాధ్యమైనంత త్వరగా నీటిని అందించే పంచాయతీల్లోనూ నీటి సమస్య లేకుండా చూస్తాం.


అన్ని ట్రేడ్స్ ముఖ్యమైనవే..

ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ రాయపరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ



నగరంలోని ప్రభుత్వ ఐటిఐలో శిక్షణ ఇచ్చే అన్ని ట్రేడ్‌లు ముఖ్యమైనవే అని ప్రిన్సిపాల్ రాయపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఫస్ట్ ఫేజ్ కింద 349 మందికి 94 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగిలిన వారిని ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి గత నెల 23 నుంచి 25వతేదీ వరకూ కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఇందులో ఆయా గ్రూపులకు సంబంధించి విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. చాలామంది విద్యార్థులు ఎలక్ట్రికల్ మీదనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్నారు. అన్ని ట్రేడ్స్ ముఖ్యమైనవే అని.. ఒకటి ఎక్కువ, తక్కువ కాదన్నారు. ఏ ట్రేడ్ తీసుకున్నా మంచి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఐటిఐలో ఫిట్టర్, టర్నర్, మిషనిస్ట్ గ్రైండర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రికల్, వైర్‌మెన్, డిఎం సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటి అండ్ ఇఎస్‌ఎం, ఇన్స్టుమెంట్ మెకానిక్, వెల్డర్ వంటి ట్రేడ్స్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన పిఎంకెవివై, పిఎం సూర్యఘర్ ముప్తి బిజిలి యోజనతోపాటు పీఎం విశ్వకర్మ అనే కార్యక్రమం కింద ఐటిఐలో శిక్షణ పొందే వారు కాకుండా బయటి వారికి చేతివృత్తుల్లో ఏడు రోజులపాటు అంటే ఐదు రోజుల థియరీ ఒకరోజు ప్రాక్టికల్స్ ఒకరోజు పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ఎంఎస్‌ఎంఇ కింద లోన్స్ ఇప్పించి దుకాణాలు పెట్టుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. తమ ఐటిఐ పరిధిలో అనంతపురం నగరంలో బాలుర ఐటిఐ, బాలికల ఐటిఐ, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి ఐదు ప్రభుత్వ ఐటిఐలు, 17 ప్రయివేట్ ఐటిఐలు ప్రస్తుతం నడుస్తున్నాయి. అయితే ప్రభుత్వ ఐటిఐల్లో దాదాపు 25 నుంచి 30 మంది దాకా ఇన్స్ట్రక్టర్స్ కొరత ఉందని, కొత్తవారిని నియమించాలని కలెక్టర్‌ను కోరనున్నట్లు వివరించారు.







'అనంత'పై దగ్గుపాటి ముద్ర..!

జిల్లా రాజకీయాల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడి నుంచే అన్ని రాజకీయ వ్యవహారాలు జరుగుతుంటాయి. అన్ని నియోజకవర్గాలకు కేంద్రంగా అనంతపురం ఉంటుంది. అందుకే ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ఈ నియోజకవర్గం నుంచి అనేక మంది హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా పని చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈయన ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి అనంతపురం నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో పర్యటిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గం పురోభివృద్ధికి పాటుపడుతున్నారు.

ప్రజాశక్తి–అనంతపురం



కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే




అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి అక్కడి చిన్నారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



వార్డుల్లో పర్యటిస్తూ.. సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రసాద్



ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఎ పునరుద్ధరణపై మాంఛూఫెర్రర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి




కెఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులతో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



కుట్టుమిషన్ల పంపిణీ చేసి వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



రుద్రంపేటలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తూ..



ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే